శ్రీ రామచంద్ర

స్త్రీలవ్రతకథలు

ద్వితీయభాగము

:o:

ఇది

బాలాంత్రపు వేంకటరావుచేఁ

ప్రకటింపఁబడియె

రెండవకూర్పు 5000



రాజమహేంద్రవరము


అద్దేపల్లి లక్ష్మణస్వామినాయఁడుగారిచే
సరస్వతీ పవర్ ప్రెస్ నందు ముద్రితము
1926

దీని వెల 6 అణాలు]   [అంచెకూలి గాక

B

విషయసూచిక

—:o:—



శ్రీరామచంద్ర

స్త్రీల వ్రత కథలు

ద్వితీయ భాగము

---

1. గాజులగౌరిదేవి కథ.

ఒక బ్రాహ్మణుని కోడలు గాజులగౌరిదేవి నోముపట్టి ఉల్లంఘనము చేసెను. అందుచేత ఆమెను చూచి అంతా చిటచిట లాడుచుండేవారు. ఇరుగుచిటచిట పొరుగుచిటచిట అత్తా చిటచిట మామాచిటచిట మగడూచిటచిట ఎవరుచూస్తే వారే ఇలాగున్నారని ఆచిన్నది విచారించుచు, అడవిలో నికి పోయి తిరుగుచుండెను. అంతట పార్వతీపరమేశ్వరులు భూమిపాలించుటకువచ్చి, ఆచిన్నదానిని చూచి ఏమి! ఇలాగు విచారించుచు తిరుగుచున్నావని యడిగిరి. అందుకామె ఇరుగు పొరుగు అత్తా మామ మగడు నన్నుచూస్తే కోపంగా ఉంటారు. అందుచేత నందరికి కోపమైతే ఎట్లు బ్రతుకునని ఇలా తిరుగుచున్నానని చెప్పెను. అలాగుకాదమ్మా! నీవు గాజుల గౌరిదేవి నోముపట్టి ఉల్లంఘనచేసినావు. ఆకారణమున నిన్ను చూచిన అందరికి కోపముగా నున్నది. నీవు తిరిగి ఆనోముపట్టి

ఉద్యాపనము చేసుకుంటే నిన్ను అంతా ప్రేమతో చూస్తారు అని పార్వతీదేవి చెప్పెను. ఆప్రకారము ఆమె యింటికివెళ్ళి ఆనోమునోచుకొని యథావిధిగ ఉద్యాపనము చేసుకోగా అప్పటినుండి ఆమె అందరికి ఇష్టురాలైనది.

దీనికి ఉద్యాపనము:—ఒక ముత్తయిదువును తీసుకొని వచ్చి ఆమెకు ఇష్టమైన గాజులు తొడిగించి, తలంటి, నీళ్ళు పోసి, చీర రవికలగుడ్డ ఇచ్చి పిండివంటలతో భోజనము పెట్టవలెను. భక్తి తప్పినా ఫలము తప్పదు. కథలోపమైనను వ్రతలోపము కాకూడదు.

---

2. గ్రహణగౌరికథ.

ఒకబ్రాహ్మణునకు నలుగురు కొడుకులును, ఒకకూతురును కలరు. ఆకూతురుపుట్టినరోజు మొదలుచేసుకొని రాత్రిపూటకులుగాను పగలు మనిషిగా అగుచుండేది. రాత్రివేళ తల్లి ఆపూటకులను పోగుచేసుకొని విచారించుచుండేది. ఆలాగున కొంతకాలమైనతరువాత పిల్లతల్లినిపుట్టింటికి తీసుకొనివెళ్ళునిమిత్తమై అన్నగారువచ్చి, అమ్మాయి! పిల్లలు పదాదివెల్లినది, గనుక ఒకసారి పుట్టింటికి రమ్మని పిలిచెను. ఆమె ఇప్పుడు కాదు యింకొకసారి వస్తానని చెప్పెను. ఆమాటవిని అతడు వెళ్ళిపోయెను. తరువాత నాలుగేండ్లుఅయినతరువాత మరల అన్నవచ్చి అమ్మాయీ రమ్మనుమని పిలువగా ఇప్పుడుకాదు వస్తానులే! అని జవాబుచె

చ్చెను. ఆమాటలకు సరే అని అతడును వెళ్ళిపోయెను. ఆ పిల్ల పెద్దదైనకొలది పురుగులు ఎక్కువ కాజొచ్చెను. అప్పుడు కూడ రాత్రి తల్లి జాగ్రత్తగా కాపాడుచుండెను. అంతట ఆపిల్లకు పది సంవత్సరములు యీడువచ్చెను. అప్పుడు తిరుగా అన్నగారు వచ్చి, ఇప్పుడైనా పిల్లను పంపినగాని లేనియెడల నీకును మేము లేము మాకు నీవు లేవు. అని గట్టిపట్టుచేయగా ఆమె సరేనని చెప్ప లేక కోడండ్రవద్దకు వెళ్ళి నాలుగురోజులు పిల్లను చూచుచుం డెదరా? అని యడిగినదట. వారు మావల్లకాదనిరి. అప్పుడు నాలుగోకోడలు నేను చూచెదను మీరు వెళ్ళిరండని చెప్పెను. ఆబ్రాహ్మణుని భార్య నాలుగోకోడలిని తలుపువాటునకు తీసు కొనిపోయి పగలంతమానము పిల్ల, రాత్రి పురుగులును, రాత్రి
౨ మాత్రము ఆపురుగులు చెదిరిపోకుండా క్రింద గుంటతీసి దీపము పెట్టుకొనినది మొదలు జాగ్రతగా గుంటలోనికి పోవుచేసుకొని ఒక్కపురుగైనా పోకుండా చూడవలయునమ్మా! అని చెప్పి కూతురునామె కొప్పగించి పుట్టింటికి వెళ్ళెను. అంత దీపాలు పెట్టేసరికి వంటచేసి మామగారికి భర్తకు భోజనము పెట్టి ఆపిల్లను గుంటవద్ద చాపవేసి పరుండబెట్టి నాలుగవ కోడలాపిల్లవద్ద పరుండెను. తరువాత ఆపిల్ల పురుగులగుచుండగా వాటినన్నిటిని గుంటలోనికిత్రోసి తెల్లవారినదాక చూచుచుండెను. అంతట ఆమెభర్త, ఇది నాయొద్దకు రావడము లేదు. ఎక్కడికో పోవుచున్నది. అని అనుమానపడి మూడురోజులైన తరువాత

నాలుగోరోజున దీపాలు పెట్టగానే భోజనము చేసి ఆచిన్నది పసుకొనే గదిగోడమీదకూర్చుండెను. అంతట ఆమెభోజనము చేసి మామూలుప్రకారము ఆపిల్లను కనిపెట్టుకొని కూర్చుండెను. ఆ రాత్రిచర్య అంతయు గోడమీద నుండి యీబ్రాహ్మణ చిన్నవాడుచూచి తెల్లవారిన తరువాత దిగివచ్చి అయ్యో! నాపిల్లలు ఇంతకష్టపడుచున్నది, ఇదియేమి? అనిభార్యనడిగి నాలుగురోజులనుంచి యేమి చేస్తూన్నావు? నాకు కనపడడం లేదేమి? అనికోపపడెను. ఈలాగంటెపని మీఅమ్మ నాకువప్ప చెప్పింది. అందుచేత కనిపెట్టుకొని యుండవలసి వచ్చినది. అని ఆమె చెప్పగా, ఈదురవస్థ యీమెకు ఎందుచేతవచ్చెనో అని విచారమును పొంది అడవిలోనికి పోయి ఆకుమీద ఆకు పాకమీదపోక వేసుకొని తలక్రిందు మీదకాళ్ళు పెట్టుకొని తపస్సుచేయ మొదలుపెట్టెను. అంతట అక్కడికి పార్వతీ పరమేశ్వరులు భూమిపాలించు నిమిత్తమైవచ్చి యీసమీపమున మనిషిసంచారము కలిగి యున్నట్టు కనపడుచున్నది, చూడవలెనని పార్వతీదేవి ఈశ్వరుని అడిగెను. ఆడవాళ్ళలో ఇదేటికు వద్దువెళ్ళవద్దని ఈశ్వరుడుచెప్పగా ఆలాకాదు, చూడవలయును అని పార్వతీదేవి భర్తను తీసుకొనివెళ్ళి తపస్సు చేయుచున్న యీబ్రాహ్మణ చిన్నవానినిచూచెను. అట్లు చూచి ఏమి అబ్బాయీ! యీలా తపస్సు చేయుచున్నావు? అని యడిగెను. అందుకా బ్రాహ్మణచిన్నవాడు "మీ కేమి ఆ

ద్వితీయ భాగము.

? తీర్చినారా? మీకెందుకు? చెప్పవలసిన "కథ జరా
ఇలా కామహాయనా! ఆర్చితారము సేమీ, తీర్చు
మేమే, చెప్పవలసిన" గని పార్వతీపరమేశ్వరులు ఒకిరి
మాణిక్య టిఒటి ముత్తైదువగలు మా పిల్లా గా కులు
గాను జరుగుచున్నది. ఆ సమయమున చెంబుకొండ గోరింకలు
తపస్సు చేయుచున్నది. ఒక బ్రాహ్మణ చిన్నవాడు చెప్పెను.
అప్పుడు పార్వతీపరమేశ్వరులు చిన్నదృష్టి చూచి మీ చెల్లెలు
క్రిందటి జన్మమందు రజస్వలయై యొంటికలేపిచి. ఆ దోషముచేత
యీ ఆమెకు వచ్చినది. కాబట్టి ఆమె బ్రాహ్మణగారి నోము పట్టించి క్ర
మప్రకారము ఉద్యాపనము చేయించిన యెడల ఆ దోషము పో
వునని చెప్పి అదృశ్యులైరి. అంత బ్రాహ్మణ చిన్నవాడిం
టికి వచ్చి పార్వతీపరమేశ్వరులు చెప్పిన గ్రహణగారి నోము చె
ల్లెలిచేత పట్టించి ఉద్యాపనము చేయించెను. అంతట ఆ దోషము
పోయి ఆ పిల్ల గార్భిణియై, యెప్పటివలె గుండెను. తరువాత తల్లి
వచ్చి పిల్లి రత్నములాగున ఉండుట చూచి మిగుల చిన్నా
ము లేమి లేకపోవుటకు సంతోషించుచు "ఏమిటి! అమ్మా
యీ! ఏలా పోయెం దానిగుణము?" అని కోడలిని అడిగెను.
అప్పుడు చిన్నకోడలు, అత్తగారు వెళ్ళిన మొదలు గ్ర
మీద అనుమానము పడుట, అడవికి వెళ్ళుట, గ్రహణగారి నోము
పట్టుచుట మొదలగు సంగతులన్ని పూర్వము వచ్చినట్లు చెప్పి న
వే గ్రహణగారి నోము పట్టుటచేత పోయినదని చెప్పి, ఆమెకు

మీకావచ్చాము! అని ఆపిల్లను అత్తగారి కన్నించె

దీనికి ఉద్యాపనము:—సూర్యగ్రహణము నాడు ఒక గా పసుపు,కుంకుమము,పండ్లు,బియ్యము, ప్రమిద,బెల్లము ... ఏకునాలతో వెదురుబుట్టలో పెట్టి, పసుపుపచ్చ నల్లని తాంబూలం పెట్టి, సూర్యగ్రహణము నాడు కథ చెప్పి, అక్షతలు వేసుకొని, తొమ్మిదిరోజులు తొమ్మిదిపద్మములు, తొమ్మిది ...లు, తొమ్మిది అట్లు నాయుడు, తొమ్మిది అప్పాలు ... జల్లెడలో పెట్టి, ... ముత్తైదువకు, చీర, రవికె పెట్టి ఒకముత్తైదువకు వాయన మియ్యవలెను.

3. పోలి స్వర్గమునకు వెళ్ళు కథ.

అనగనగా ఒకచాకలిది. దానికి ఐదుగురు కొడుకులు నలుగురు కోడళ్ళు కలరు. ఆచాకలిది ముగ్గురుకోడండ్రను, తాను ప్రతిరోజు కార్తికమాసములో అర్ధరాత్రి ఝాము లేచి దీపములు ఉదయము కాకుండా స్నానము చేయునది, దీపము పెట్టి ప్రతిరోజు ... జరిపెను. తరువాత కార్తికబహుళ అమావాస్యనాడు తెల్లవారుజామున లేచి కడగారకోడలితో మేము స్నానమునకు వెళ్ళుచున్నాము. మేము వచ్చేవరకు ఇంటివద్ద జాగ్రత్తగా నుండవలసినదని చెప్పి చాకలిది, ముగ్గురుకోడండ్రను స్నానమునకు వెళ్ళెను. అప్పుడు చిన్నకోడలు లేచి చల్లచేసి కవ్వమున

పొంగియున్న వెన్న ఊడ్చుకొనిపత్తిచెట్టుక్రింద పడియున్న ఒ
క పత్తికాడ తెచ్చుకొని నూలోత్తివద్ద స్నానముచేసి దీపము వెలి
గించుకొని అత్తగారు రాకుండా ఆదీపముమీద చాకలిమాన
మునకుచేసెను, అప్పుడు దానికి ఆకాశమునుండివిమానము వ
చ్చెను. ఆవిమానము నెక్కి బొందెతోకూడా స్వర్గమున
కు చాకలి వెళ్లుచుండెను. ఈ వెళ్లడము పతిమొక్కున దీపములు
పెట్టుకొనుచున్నవాళ్లందరు చూచి "చాకలిపోతే స్వర్గమున
కు వెళ్లుచున్నది, చాకలిపోతే స్వర్గమునకు వెళ్లుచున్నదని
అందరు ఆశ్చర్యపడసాగిరి. అంతట "నాకోడ లేమిటి స్వర్గము
నకు వెళ్లడ మేమిటి" అని చాకలిని, గాని ముగ్గురుకోడండ్రును
ఆశ్చర్యముతో చూచిరి. అలా చూచి ఆవిమానము మీద
నుండి వెళ్లే దాని కాళ్లు నలుగురు పట్టుకొనిరి. అప్పుడు విమానమూ
ర్తి వచ్చి, ఈకోడలిని నమస్కరించి వాళ్లను ముగ్గురిని పట్టు
కొని [illegible] ఇది
శ్రద్ధాభక్తులతో చెప్పబడినది. కాబట్టి దీనికి బొందితో స్వర్గము
వచ్చినది. కనుక పతివ్రతలు వాత్ర పోనని ని శాపము [illegible]
పట్టిపోయెను. ఈ కథ చెప్పి అక్షింతలు వేసుకోవలయును.

దీనికి ఉద్యాపనము లేదు.

---

౪. పోలాల అమావాస్య కథ.

ఒక గ్రామమునందు ఏడుగురు కొడుకులు ఉన్నారు

కోడండ్రు కలరు. ఏడుగురు కోడండ్రు పోలాలఅమావాస్య నోమునోచుకొందామని యత్నము చేసుకొనిరి. అంతలో కడ సారపు కోడలికి అమావాస్య రోజున ఒక పిల్ల చచ్చిపోయెను. ఆకారణము చేత ఆయేటికి ఆనోము అంతా మానివేసిరి. అదిమొదలు ప్రతిసంవత్సరము వీళ్ళంతా నోము నోచుకుందామని యత్నము చేయుచుండుటయు అమావాస్య వచ్చేసరికి కడసారపు కోడలికి పుట్టినపిల్ల చచ్చిపోవు చుండుటయు తటస్థించు చుండుటచేత వాళ్ళ కానోము పట్టుటకే వీలులేకపోవు చుండెను. ఇట్లు యేడేళ్లు అయిన తరువాత, ఏటేట యీకోడ సారపుదానికి పుట్టి,చావ అని తిట్టుకొంటూ కోడండ్రంతా మళ్లీ యత్నముచేసుకొనిరి. అమావాస్య వచ్చేసరికి సరిగా కడ సారపు కోడలకి ఒకపిల్ల మళ్ళీ చచ్చిపోయెను. అంతా తిట్టిపోతా గని చెప్పి చచ్చిపోయిన పిల్లను ఇంటిలో పెట్టి తాళము వేసుకొని కడసారపు కోడలు అందరి తోడికోడండ్ర యింటికి వెళ్ళెను. అందరికి తలాయొకపని సాయము చేసెను. తరువాత ఒకరి యింటిలో తలంటి నీళ్లుపోసుకొని మరియొకరి యింటిలో పిండి, పప్పు మొదలయినవి తెచ్చుకొని యింటికి వచ్చి చచ్చిన పిల్లను యింట్లో పెట్టుకునే తానుకూడా నోము నోచుకొనెను. ఆరాత్రిదాకా ఉండి చీకటిలో చచ్చినపిల్లను బుజముమీద వేసుకుని పోలేరమ్మ గుడ్డిదగ్గరకు వెళ్ళి ఆపిల్లను అక్కడ పెట్టి ఏడ్చుచుండెను. ఇంతలో అమ్మవారు గ్రామసంచారము వెళ్లి గు

నీపక్కను వచ్చి యేడుచుచున్న యాచిన్నవానిని చూచి "ఏమ
మ్మా! ఇలాయేడ్చు చున్నా" వని యడిగెను. అందుకా చిన్నది
"ఏడేండ్లనుండి నేడుగురు పిల్లలను ఈయమ్మవారికి అప్పగించు
చున్నాను. ఈయేడు కూడా యీపిల్లచచ్చిపోయింది తోడికో
డండ్లను తిట్టిపోతారని ప్రొద్దుటినుండి దాచి ఇప్పుడుతీసుకొని
వచ్చి యిక్కడ పడవేసి యేడ్చుచున్నా" నని చెప్పెను. అప్పు
డు అమ్మవారు కరుణించి నీపిల్లలకు మరేమీ భయములేదు.
నేను తీసుకొనివచ్చి యున్నానని చెప్పి అక్షతలు ఆచిన్నదాని
చేతిలో పోసి "నీవు నీపిల్లలను పెట్టినచోటికివెళ్ళిపిలువుము" అ
ని చెప్పెను. ఆమె ఆప్రకారము [illegible] ఆ అక్షతలు
చల్లి "అంజేలాడ! రాగా! మువ్వలాడ! రారా!" అని
పిలువగా ఏడుగురిని పిలువగా అందరు పలుకుచు లేచి చక్కా వచ్చి
రి. ఆమె సంతోషముతో ఆపిల్లలను తీసుకొని యింటికి వెళ్ళెను.
తల్లివారి [illegible] అందరుచూచి అయ్యో! ఇదేమిటి అమ్మా!
ఈపిల్లవాళ్ళు ఎక్కడనుండి వచ్చినారని యడిగిరి. ఆచిన్నది వారందరి
తోను తాను [illegible] చెప్పి [illegible] దినమువలన
పిల్లలు బ్రతికి వచ్చినారని చెప్పెను. అప్పటినుండి ప్రతిసంవత్సరము
ఈ [illegible] అందరు
యీకథ చెప్పి అక్షతలు వేసుకొనుచుండిరి. అందుచేత అ
మ్మవారు సంతోషించి సంతానము లేనివారికి సంతానమిచ్చి

సంతానము కలవారికి కడుపుచలువిచ్చి రక్షించెను.

దీనికి ఉద్యాపనము లేదు.

---

5. కరుళ్ళ గౌరిదేవి కథ.

ఒక బ్రాహ్మణునకు అయిదుగురు కొడుకులు కలరు. ఆ అయిదుగురు కొడుకులకు పెండ్లిఅయి అయిదుగురు కోడండ్రు కాపురమునకు వచ్చిరి. అందులో అయిదవ కోడలు కరుళ్ళ గౌరిదేవి నోముపట్టినది. అంతాకూడా, వేసివెళ్ళకుండా భాగ్యముతో నుండిరి. అలాఉండి అత్తసొమ్ము ఒద్దు, మామసొమ్ము ఒద్దు, బావసొమ్ము ఒద్దు, మరుదసొమ్ము ఒద్దు, నాసొమ్మె నాకిమ్మని సూర్యదేవుని ప్రార్థించి, ఆమె రోజూ నమస్కారములు చేసేది. అట్లు నమస్కారములు చేసిన కొంతకాలమునకు అత్తగారికి, మామగారికి, బావగారికి, మరుదులకు, భర్తకు, ఎల్లవారికి ఆమెమీద కోపంగా వుండేది. ఆమె ఒకరోజున పడుకొని నిద్రపోవు చుండగా మంచముతో పాటు తీసుకొనిపోయి, మహారణ్యములో పారవేసిరి. ఆమె కొంతసేపటికి నిద్రమేలుకొని అడవిలోనే నీళ్ళుపోసుకొని సూర్యభగవానునకు నమస్కారములు చేయుచుండగా ఆమెదోసిలికి నిండుగా వరహాలు వచ్చెను. ఆమె అవి తీసుకొని సమీపపల్లి కేగి, పసుపు, కుంకుమ, గిన్నె, ఉ

ప్పి, మిరపకాయలు, బియ్యము మొదలగు సామానవస్తువులను [illegible] కొని ఒక గొల్లముసలివాని సహాయమున నొక గుడిసెలో నివసించియుండెను. ఇంటివద్ద నున్నవాళ్ళు కడకి అష్టదరిద్రము పట్టుకొని, నానాస్థలములు తిరుగుచు తినుటకు తిండి కట్ట గుడ్డ లేక బాధపడుచు ఒక రోజున కట్టెపుల్లలనిమిత్తము ఈయడవి లోనికి వచ్చిరి. అట్లువచ్చి తమకు సమీపములో నొకచోట సూర్యనమస్కారములు చేయుచున్న యీచిన్నదానిని చూచి తక్కినకోడండ్రంతా ఇదిగో! మాతోటికోడలు ఈలాగే సూర్యనమస్కారములు చేయుచుండేది. అని తమవారితో చెప్పసాగిరి. సూర్యప్రభావమువల్ల అడవిలో నున్న చిన్నది డబ్బు కలదై మేడలు, మిద్దెలు, తోటలు, దొడ్లు కట్టించి అరిదేశి పరదేశి పస్నే-అడ్డము లేకుండా అన్నము పెట్టుచుండెను. ఆ సమయమునందు ఆమెఅత్తా, మామా అక్కడకు వచ్చి మాకింత అన్నము పెట్టించెదవా! అని యడిగిరి. అప్పుడు అత్తమామను అని ఆమె గ్రహించి మామామగారు అత్తగారు మీలాగేవుండేవారు. మీదేవూరు! మీరెవ? రని అడిగెను. అందుకు వారు మేము ఫలానా అని చెప్పిరి. అంతలో పనిమనిషి వచ్చెను. వారి ముగ్గురికి ఆమె తలంటి నీళ్ళుపోయించి వారికి సకలోపచారములు చేయుచు పిన్నమూడుగిన్నెళ్ళు కంచములలో పెట్టి గోత్రకంచముకొని చీ!, ఒకచినికలగుడ్డ, కన్నీళ్ళు పెట్టుకొని ఉద్యాసనము

చేసుకొనెను. ఏడాది అయినతరువాత చీర,రవిక, పదమూడుకరుళ్ళు, క్రొత్తకంచములో పెట్టి ఉద్యాపనము చేసుకొనవలెను. కథలోపమైనను వ్రతలోపము కాకూడదు. భక్తితప్పినా ఫలముతప్పదు.

---

6. నిత్యశృంగారము కథ.

రాజుభార్య, మంత్రిభార్య, నిత్యశృంగారము నోము పట్టిరి. రాజుభార్య సేవకులచేత తాంబూలము, బొట్టుపెట్టించుచుండెను. మంత్రిభార్య అట్లుగాక తానే స్వయముగా బొట్టుపెట్టి తాంబూలము నిచ్చుచుండేది. ఈలాగున నిత్యముగా నీమెకు కడుభాగ్య మబ్బినది. రాజుభార్యకు అన్యహస్తముచేత దరిద్రము సంభవించెను. అందువలన నామె [illegible] మిక్కిలి దుఃఖించుచు కూర్చుండెను. ఇట్లుండగా సాక్షాత్పరమేశ్వరుడు ఆమెకు ప్రత్యక్షమయి యెందు కేడ్చుచున్నావమ్మా! అనియడిగెను. ఆర్చెడువారా, తీర్చెడువారా, [illegible]? ఏమండీ! అయ్యా మీరెవరో యనెను. అంతట [illegible] కాదు, ఆర్చెడువారము మేమే, తీర్చెడువారము మేమే, దుఃఖకారణమేమో చెప్పవలసినది. అనియడిగినారు. మంత్రిభార్యయును, నేను నోముపట్టినాము. ఆమెకు భాగ్యమువచ్చినది. నాకు దరిద్ర

మువచ్చినది. ఎందుచేత నాకీ దరిద్రము వచ్చినదో తెలియక దుః ఖించుచున్నాను. అని యామె చెప్పెను. నీవు దాసీజనములచే ప్రతికృత్యములు జరిపించినావు, అందుచేత నీకీ [illegible] దరిద్రము వచ్చినది. మంత్రిభార్య శ్రద్ధగా తానే స్వయముగా నోము లుచేత నామెకు భాగ్యము లభించెను. నీవు తిరిగి యా నోము పట్టి కథ చెప్పుకొని, అక్షతలు వేసుకొని పదారు [illegible] శ్రద్ధగా తాంబూ లమిచ్చుకొనుచుండిరి, [illegible] నీకు సమస్తము చెప్పి [illegible] వతము [illegible]. అప్పుడీ నోము పట్టి పదారు కథ చెప్పుకొని అక్షతలు వేసికొని [illegible] ఒక ముత్తైదువ [illegible] భోజనము పెట్టి తాంబూలము నిచ్చి, [illegible] చూపించి, పదార్థములను [illegible] నామె నోము ఉద్యాపనము చేసికొని [illegible].

ఉద్యాపనము:— [illegible] చీర, రవిక [illegible], భోజనము పెట్టి, [illegible], [illegible], [illegible], కాటుక [illegible], [illegible], [illegible], [illegible] [illegible], ఉద్యాపనము చేసికొనవలెను.

---

7. [illegible] నోము కథ.

[illegible] నోము పట్టిన [illegible] [illegible] వెనుక [illegible].

ఉద్యాపనము:—ఒక ముత్తైదువునకు తెల్లవారకుండా తలయంటి నీళ్ళుపోసి తానును తలయంటుకొని నీళ్ళుపోసుకొని చీర, రవికలగుడ్డయు ఆముత్తైదువున కిచ్చి పిండివంటలతో భోజనము పెట్టి కుంకుమభరిణె, దక్షిణ, తాంబూలము లొసంగి యుద్యాపన చేసికొనవలెను.

---

8. కుంకుమగౌరి నోముకథ.

సోమయాజులుగారి కూతురు కుంకుమగౌరి నోముపట్టి ఉల్లంఘన చేసినది. అందువలన చిన్నతనములోనే విధవరికము వచ్చినది. తలిదండ్రులు ఆచిన్నదానిని తీసికొని కాశీపట్టణమునకు వెళ్ళిరి. అక్కడికి వెళ్ళినను ఆచిన్నదాని వైధవరికము పోలేదు. ఒకనాడా చిన్నదాని తండ్రి గంగయొద్దను గూర్చుని తపస్సాచరించుచుండ ఈశ్వరుడాయనకు ప్రత్యక్షమై, "ఏమి! బ్రాహ్మణుడా! ఇట్లుకూర్చుని యున్నావు?" అని యడిగెను. అప్పుడా బ్రాహ్మణుడు "నాకు లేక లేక యొక కూతురు కలిగెను. ఆ చిన్నదానికి వివాహము కావించితిని. వివాహ మగుచున్న నాటికే ఆమెకు విధవరికము సంభవించినది. అదృష్టహీనురాలైన నోపక కట్టుబట్టయుతముగా నీపట్టణము వచ్చియున్నా ని చెప్పినాడు. "అయ్యో! నీ కూతురు క్రిందటిజన్మమున

కుంకుమగౌరి నోముపట్టి ఉల్లంఘన చేసినందున కౌమార్యదశయం దే విధవరికము సంభవించినది." అని పరమేశ్వరుడు దయారసంబు తనమోమున తొలుకాడుచుండ బలికెను. అప్పుడా బ్రాహ్మణుండయ్యా! ఇప్పుడేమియొనర్చిన నీకష్టము తొలగునో యాన తీయవలయునని యా పరమేశ్వరుని ప్రార్థించెను. ఈనోము తిరిగి యీనోము పట్టి యుద్యాపనము చేసినచో యీకష్టము పోవునని యా ఈశ్వరుడానతిచ్చి యదృశ్యుడాయెను. అప్పుడా ప్రకారము చిన్నదానిచే నోముపట్టించి యుద్యాపనము చేయించెను.

ఉద్యాపనము:— పదిమూగ్గురు ముత్తైదువులకు బొట్టుపెట్టి కుంకుము పోసి నల్లపూసలు లక్కజోడు తెల్లచీర తాంబూలము యిచ్చి పదిముగ్గురు ముత్తైదువులకు పదిమూడాభరణములు యివ్వవలెను.

---

4. చిక్కిళ్ళగౌరి.

చిక్కీ చిక్కనపూ చిక్కిళ్ళగౌరినోము పట్టి ముత్తైదు ముత్తైదువలందర వచ్చెను కథనమినాడు కథచెప్పి యక్షింత లేసుకొని ఎత్తుకున్న బిడ్డ లెడబాయకుండ, చంకబిడ్డ నడుమ డ ఎక్కలో బిడ్డ బాయకుండ కంటికి నిట్టూకి కంగకుండా, నీకి

గాజు చెదరకుండా, కాలిమట్టె కదలకుండా కట్టినబట్ట నలగకుండా తొడిగినరవిక తొలగకుండా వంటిసొమ్ము వదలకుండా బొట్టుకాటుక ఎడబాయకుండా ఉండవలెనమ్మా! వెండిచిక్కుళ్లు పయిడిచిక్కుళ్ళు నేపంచిపెట్టితిని. చిక్కుళ్ల గౌరిదేవితల్లీ! చింత లేకుండ నీసంపదనిమ్మా. అనికథ చెప్పుకుని అక్షతలు వేసుకొనెను.

ఉద్యాపనము:—ఒక బంగారపు చిక్కుడుపూవు చేయించి చీర రవికెలగుడ్డయిచ్చి దక్షిణతాంబూలము లుంచి ఒక ముత్తైదువునకు పిండివంటలతో భోజనముపెట్టి పయిన చెప్పిన బంగారపు చిక్కుడుపూవు చీర రవికెలగుడ్డ దక్షిణతాంబూలములతో వాయన మియ్యవలెను.

---

10. తవుడుగౌరి.

తవుడుగౌరి పట్టినసఖియకు తల్లి, తండ్రి, అత్త, మామ [illegible] వేళ [illegible]. తల్లి, తండ్రి, అత్త, మామలు కూడా [illegible] ఉన్నారు, ఏమి? ఏమినోము పట్టినావమ్మా! అని అందరు అడిగినారు. ఏమినోచేదానమ్మా! [illegible] జన్మమున [illegible] తవుడుగౌరినోము పట్టి ఉద్యాపనము చేసికొన్నది. అందుకున్న ఫలమే గాని పట్టినఫలము గాదు. అది చెప్పెను. [illegible] ఇంతఫలము గలిగెను. పట్టినట్టయిన

12. చద్దికూటి మంగళవారముల కథ.

ఒక రాజుకూతురు బ్రాహ్మణుని కూతురు చద్దికూటిమం
గళవారముల నోము పట్టిరి. బ్రాహ్మణునికూతురు వారం వా
రం ముత్తయిదువను పెట్టుకొని తోరముకట్టి అవమానములేని
కూర, పప్పు, చారు, అన్నము వండి ముత్తుకొని ప్రొద్దు,
న్న వాటిమీద సిద్ధము చేసుకొని కథ చెప్పి, అక్షతలు వేసుకొ
ని ముత్తయిదువకు పెట్టి తాను తిని ముత్తయిదువకు దక్షిణ
తాంబూలము ఇచ్చెను. ఆ రాజపుత్రి అయిన రాజకుమార్తె పక్క
ముగ్గురు పేరంటాండ్రకు యథాశక్తిగ దక్షిణ తాంబూలము
లిచ్చి ఉద్యాపనము చేసుకొనెను. రాజకూతురుకు దరిద్రము
వచ్చెను. ఆమె ఆ దారిద్ర్యము భరింపజాలక అరణ్యమునకు వెళ్లి కూరుచు
చుండగా పార్వతీపరమేశ్వరులు ప్రత్యక్షమయి ఏమమ్మా!
ఇలా వచ్చినావు? అని అడిగిరి. తినుటకు అన్నము, కట్టుటకు
బట్ట లేక దరిద్రముచేత బాధపడుచు యీలాగు వచ్చినానని ఆ
మె చెప్పెను. అప్పుడు పార్వతీపరమేశ్వరులు నీవు చద్దికూటి
మంగళవారముల నోముపట్టి యది ఉల్లంఘన చేసినావు. ఆ
కారణముచేత నీ కీదరిద్ర బాధ సంభవించినది. నీవు తిరిగి యిం
టికి వెళ్ళి ఆనోము పట్టి యథాశక్తిగ ఉద్యాపనము చేసుకొన్న
యెడల నీ బాధ పోవునని చెప్పి యదృశ్యులయిరి. అప్పుడామె
యింటికి వెళ్ళి నోముపట్టి ప్రతివారము ముత్తయిదువను

పెట్టి,పిమ్మట అయినవారితో ఉద్యాపనము చేసుకోగా దరిద్ర బాధ పోయెను.

దీనికి ఉద్యాపనము:—పదముగ్గురు పేరంటాండ్రకు తలంటి,నీళ్ళుపోసి, పదమూడుడబ్బులు దక్షిణ, తాంబూలము, పదమూడు రవికలగుడ్డలుపెట్టి, తొలినాడు అస్తమానము వేళ వంట చేసి,మూతపెట్టి, శుద్ధిచేసి, ప్రొద్దున్నే ముత్తయిదువలకు భోజనములు పెట్టి, పదమూడు మూకుళ్ళలో ఉచద్ది పెట్టి,పదముగ్గురకు వాయనము ఇయ్యవలయును. కథలోపమయినను వ్రతలోపము కాకూడదు. భక్తితప్పినను ఫలము తప్పదు.

---

13. రేగులగౌరి కథ.

ఒక రాజుగారిభార్య రేగులగౌరినోముపట్టిమరచిపోయెను. ఆమెకు సంతానము లేదు. సంతానము లేక పోయెగదా! అని విచారముతో తలంగట్టుకొనిపరుండెను. ఆసమయమున విష్ణుమూర్తివైష్ణవుని వేషముతో వచ్చి "ఏమి అమ్మాయి లాగు పరుండి యున్నావు!" అని యడుగగా సంతానము చింతచేత యీలాగు పరుండి యున్నానని చెప్పెను. నీవు లగౌరినోము పట్టి మరచిపోయినావు. అందుచేత నీకు సంతానము కలుగలేదు. ఇప్పుడైనా బంగారు రేగుపండ్లు త

నగసోలను చేయించి దక్షిణ తాంబూలములతో ఒక బ్రాహ్మ
ణునకు వాయనము ఇచ్చినట్లయిన నీకు పిల్లలు పుట్టెదరని చె
ప్పి యాయన చక్కా వెళ్లెను. అందుకు ఆమె లేచి అట్లే ప్రకా
రము బంగారు రేగుపండ్లు తవ్వెడ నసోలను చేయించి ఒక బ్రా
హ్మణునకు వాయన మిచ్చెను. తరువాత ఆమెకు సంతానము
కలిగెను. అప్పుడంతా వచ్చి ఏమినోము పట్టినావమ్మా! ఏ
మి వ్రతము చేసినావమ్మా! నీకు సంతానము కలిగినదని య
డిగిరి. ఏమీ లేదు; నేనొకప్పుడు రేగులగౌరి నోముపట్టి మరచి
పోయినాను. అందుకు ఇప్పుడు విష్ణుమూర్తిలాగొక బ్రాహ్మ
డు వచ్చి ఆసంగతి చెప్పి రేగులగౌరి నోము తిరిగి పట్టుమని చెప్పు
గా పట్టినాను. అందుచేత నాకు బిడ్డలు కలిగినారని యా
రాజుభార్య అందరితోను చెప్పెను. అప్పుడంతా ఆనోము పట్టి
ఏడాది అట్లుంచి చేసుకొని ఏడాది అయిన తరువాత ఉద్యాప
నము చేసుకొనిరి.

ఉద్యాపనము:—కుంచెడు తవ్వెడు రేగుపండ్లు తెచ్చి
అందులో ఒక బంగారపు రేగుపండు వేసి ఒక బ్రాహ్మణునకు
తలంటి నీళ్లుపోసి పంచెలచాపు ఇచ్చి ఆ కుంచెడు తవ్వెడు రే
గుపండ్లు బంగారపు రేగుపండు తోపాటు బ్రాహ్మణునకు వా
యన మియ్యవలయును. కథలోని నైనను ప్రతిబంధము కా
కూడదు. భక్తి తప్పినను ఫలము తప్పదు.

14. పండుతాంబూలముల నోముకథ.

ఒక రాజుభార్యయు మంత్రిభార్యయు పండుతాంబూలముల నోము పట్టిరి. మంత్రిభార్య ఏరోజు తాంబూలము లారోజున యిచ్చుచుండెను. రాజుభార్య భాగ్యముచేత అన్ని ఒక్కసారే యిచ్చెదనని యూరకొన్నది. రాజుభార్య కాలక్రమముచేత సంతానము తొలగి చాలా విచారమును పొందుచుండెను. మంత్రిభార్య సిరిసంపద కలదై బాగుండెను. నాతో నోముపట్టిన యీమెకు యిట్టిసంపద కలుగుటకేమి నాకు లేకపోవుట యేమని రాజుభార్య విచారముతో అడవిలోనికి పోయి తపస్సు చేయు మొదలుపెట్టగా అక్కడకు పార్వతీపరమేశ్వరులు భూమి పాలించుటకు వచ్చి ఇదేమని యామెను నడిగిరి. అప్పుడామె, మంత్రిభార్య నేను పండుతాంబూలముల నోముపట్టినాము. ఆమెకు సిరిసంపద నూరుగా కలిగినది. నాకు లేదు. అందుచేత యీలాగున వచ్చినానని చెప్పెను. పార్వతీపరమేశ్వరు లప్పుడు, నీవు భాగ్యమదముచేత గర్వించి యొక్కసారిగా యిచ్చెదనన్నావు. అందుచేత నీకు బిడ్డలు పుట్టినారు కారు. ఇప్పుడు తిరుగ యింటికి వెళ్లి యథావిధిగ ఆనోము పట్టి ఉద్యాపనము చేసుకొన్నయెడల నీకు సంతానము కలుగునని చెప్పి వారు వెళ్లిపోయిరి. అప్పుడామె యింటికి వచ్చి పార్వతీపరమేశ్వరులు చెప్పినప్రకారము తిరిగి పండుతాంబూలముల నోము

యథాశక్తిగా పట్టి భక్తి శ్రద్ధలతో పదాదిలక్షతలు వేసుకొని ఉద్యాపనము చేసుకోగా ఆమెకు అప్పుడు సంతానము కలిగెను.

దీనికి ఉద్యాపనము:—ఒకపళ్లెము కొని, ఒకముత్తైదువునకు తలంటనీళ్లు పోసి, పిండివంటలతో భోజనము పెట్టి, చీర, రవికలగుడ్డ ఇచ్చి, పాతికపండ్లను తక్కువ లేకుండా ఆపళ్లెములో ఆముత్తైదువునకు వాయన మీయవలెను. కథ చెప్ప మైనను వ్రతలోపము కాకూడదు. భక్తి తప్పినను ఫలము తప్పును.

15. మునికార్తిక వ్రతము.

ఒకబ్రాహ్మణుని పెండ్లాము మునికార్తికదీపముల నోము పట్టి ఉల్లంఘన చేసెను. అందువలన ఆమెకు దరిద్రమును కష్టశోకములును వచ్చెను. అది భరించజాలక బ్రహ్మదేవునియొ
ద్దకు వెళ్లి, వరమునిగి తెమ్ము [illegible] టానని ఆమె బయలుదేరి క్షే
త్రముదాని, శ్రీవంతో [illegible] కు కనబడి ఎక్కడకు
వెళ్లెద వమ్మా!" అ [illegible] దేవునియొద్దకు వె
ళ్లుచున్నా [illegible] బ్రాహ్మణుడు
అమ్మా! [illegible] పెండ్లాముని యడిగె

దిజన్నా...లనుండి అన్నపానములు లేక యీలాగున్నాను. ఆ
నిచెప్పు మని యాబ్రాహ్మణుడు చెప్పెను. సరే అని యామె
కొంతదూరము వెళ్లగా అక్కడ పండ్లతో నున్న ఒక పుంత
మామిడిచెట్టు కనపడి అమ్మా! ఎక్కడికి వెళ్ళుచున్నావని అ
డిగెను. నేను బ్రహ్మదేవుని యొద్దకు వెళ్లి వరము తెచ్చుకొను
టకయి పోవుచున్నానని యాబ్రాహ్మణి చెప్పగా అమ్మా!
నాదకూడా ఒకమనవి ఉన్నది. అని యాచెట్టుచెప్పెను. అది
యేమిటో చెప్పుమని యావిప్రునిభార్య అడుగగా, మూడువ
రుషాంతరములనుండి నిండి పండి యున్నాను, ఎవ్వరూ ఒక
పండయినా కోసుకొని తినరు. అది ఏందుచేతనో అడిగిరమ్మని
చెప్పెను. అంతట ఆబ్రాహ్మణుని భార్య బయలుదేరి వెళ్ళుచుం
డగా కొంతదూరము వెళ్లేసరికి ఒకఆవు, దూడ మొలబంటి గ
డ్డిలో మేయకుండా నిలబడియుండి అమ్మా! ఎక్కడికివెళ్ళుచు
న్నావని యడిగినది. అప్పుడా బ్రాహ్మణస్త్రీ బ్రహ్మదేవుని యొ
ద్దకు వరములు తెచ్చుకొనే నిమిత్తము వెళ్ళుచున్నానని చెప్ప
గా అమ్మా! మాది ఒ [illegible] యున్నది. అ [illegible]గి రావల
యునని యువిచెప్పె [illegible] ని యామె యడుగగా
యీలా నిలబడి [illegible] కనుకొ
ని రావలయునని [illegible] మరింకొం
తదూరం మేగు సరి [illegible] ంటు ఆమెకు

కనపడి అమ్మా! ఎక్కడికి వెళ్ళుచున్నావని ఆ గామె నడిగె ను. బ్రహ్మవద్దకు వెళ్ళి వరము తెచ్చుకొంటాను. అని ఆమె చెప్పగా, అమ్మా! నాదికూడా ఒక చిన్న మనవియున్నది దే వునకు చెప్పుము. అలాగే అని ఆమె కొంతదూరము పోగా గా ఒక చోట వెదురుదబ్బపైన కోకము తగులుకు [illegible] చూచి యీమె మరికొంతదూరము వెళ్ళునప్పటికి అక్కడ అగ్ని [illegible] అంటుకొని మండుచుండెను. అది చూచి [illegible] దూరము వెళ్లేసరికి బ్రహ్మలోకము కనబడెను. అప్పుడు ఆమె బ్రహ్మలోకము లోనికి వెళ్ళి బ్రహ్మ యెదుట నిలుచుండెను. ఆ మెను చూచి బ్రహ్మ ఏమమ్మా! యీలాగున [illegible] చేసినావని అడుగగా, దరిద్రముచేసిన [illegible] కోపముచేతను [illegible] లేక యీలా వచ్చినానని చెప్పెను. [illegible] జన్మము [illegible] కార్తికదీపముల నోములు [illegible] ఉల్లంఘనము చేసినావు. ఆ కార్తి కము చేసి ని [illegible] నిన్న [illegible] పట్టినది. నీ వు మరల యింటికి వెళ్లి యిని కార్తికదీపముల నోము [illegible] మూడు కార్తీలు సమ [illegible] పాలించుచుండినయెడల [illegible] లాగు; అని బ్రహ్మ చెప్పెను. అప్పుడు ఆమె, నా [illegible] దా [illegible] మన [illegible] మీద జన్మములు [illegible] నావు [illegible] గా ఉన్నాను. ఎందుచేత ననియడిగెను. అప్పుడు బ్రహ్మ [illegible] [illegible] చేసుకొన్నాను. ఎవరికి [illegible] [illegible] దీ

ప్పినాడుకాడు, అందుకుచేత ఆ దుర్భాగ్యత కలిగింది. కాబట్టి నీవు వెళ్లేటప్పుడు ఆయనతో "రాము" అనుమాటలు చెప్పివెళ్ళుమని బ్రహ్మ జెప్పుడు చెప్పెను. త్రోవలో ఒక ముంతమామిడిచెట్టు పండ్లుపండి యున్నది. దానిపండ్లెవ్వరును కోసుకొని తినరలు, ఎందుచేతనని యామె యడుగగా, ఒకముత్తయిదువ, పదిమందికొడుకులతల్లి; ఒకపిల్లవానిని పెంపు ఇయ్యమనగా, ఇచ్చినదికాదు; ఆ కారణముచేత వంశము పోయినది. ఆశాపము తగిలి ఆమె చెట్టయి పుట్టింది. నీవు వెళ్ళేటప్పుడు ఒక పండు తిని చక్కా వెళ్ళుమని బ్రహ్మ చెప్పెను. త్రోవలో నొక యావు, దూడ, మొలబంటి గడ్డిలో మేత మేయకుండ నిలుచుండి యున్నవి. ఎందుకు చేతనని యామె యడుగగా, అత్త కోడళును, ఆవునకు, దూడకు గడ్డి నీళ్ళు పోయుటకు వంతు లాడి నే పోసినావంటే నీవె పోసినావని పోయుట మానివేసినారు. అందుకుచేత దారిద్ర్యమును ఈలా పట్టి గడ్డి మేయకుండా నిలిచియున్నారు. నీవు వెళ్లేసమయమందు గుప్పెడు గడ్డి తీసి వానికి వేసి యిన్ని నీళ్ళు పోసి మరి వెళ్ళుమని బ్రహ్మ జెప్పుడు చెప్పెను. సరే, త్రోవలో నొక మల్లెంటున్నది. దానినిండా పూవులున్నవి. ఎవ్వరును నొక్క పువ్వయినను కోసు కొనరు ఏమి కారణమని యా బ్రాహ్మణి యడుగగా, అది పూర్వము బోగముది. ఆజన్మ మంతయు మల్లెపూవులు తెచ్చుకొని ఒక్క పూ

వ్వాయినను ఎవ్వరికి ఇవ్వకుండా తానే అలంకరించుకునేది. అందుచేత యీలా పుట్టింది. ఇప్పుడు నీవు వెళ్ళేటప్పుడు ఒక పుష్పం కోసుకొనుము. తరవాత అందరు కోసుకొంటారు. అని బ్రహ్మ చెప్పెను. సరే. గ్రామంలో దక్షిణమున కోకలు కాలిపో వుచున్నవి. ఎందుచేత నని యామె యడుగగా, [illegible] ఆడబోడుచులకు తీసుకొనివచ్చి ఒక బట్ట యెప్పుడును పెట్టిన పా పాన బోలేను. అందుచేత వారి చీరలు తగులబడి పోవుచు న్నవి. నీవు వెళ్ళేటప్పుడు అందులో నొక కోక తీసి కట్టుకొనుము చల్లారిపోవును. అని బ్రహ్మదేవుడు చెప్పెను. సరే. ఇంకొక చోట అట్లపెనములు నుండిపోవుచున్నవి. ఎందుచేత నని యాబ్రాహ్మణి యడుగగా, అత్త, కోడలు ఎదురు వాయనాలు అందుకున్నారు. అందుచేత నుండుచున్నవి. నీవు వెళ్లేటప్పుడు నీళ్ళుచల్లి వెళ్ళుము. అని బ్రహ్మదేవుడు చెప్పెను. సరే. ఇవ న్నియు చేయుదును. నాకు ఫలితమేమిటి? అని యామె యడు గగా, మున్నూటఅరువది వత్తులు వేసి సిద్ధెనూనెపోసి దీపాలు వెలిగించినావు. వెలిగించినందుకు నావత్తుల ఫలము మానికొసి ఒకొకిన ఫలమిచ్చినాను. వెళ్ళినోముపట్టి ఉద్యాపనము చేసుకొ మ్మని బ్రహ్మచెప్పెను. అప్పుడామె సరే, మంచి దని తిరిగి వ చ్చుచు, అట్లపెనములపై నీళ్ళుచల్లి, మరి కొంత దూరము వెళ్ళి దక్షిణమున కోకలు తగులబడి పోవుచుండగా ఒకటి తీసికొ

ని కట్టుకొనెను. మరికొంత దూరము వెళ్ళి సన్నెపందిరిని రెండు పువ్వులు కోసుకొని కొప్పులో పెట్టుకొనెను. మరికొంత దూరము వెళ్ళి ఆవునకు దూడకు గడ్డివేసి వెళ్ళిపోయెను. ఇంకను కొంతదూరము వెళ్ళి ముంతెడు మంచినీళ్లను ఒకపండు కోసుకొని తినెను. తరువాత బ్రాహ్మణుని యొద్దకు వెళ్ళి వారింట్లో బియ్యము పోసి పరమాన్నము వండి అది పళ్ళెములో పోసి "రామ రామ రామ." అని నమస్కారములని యాతనికి పెట్టి తిన్నగా యింటికి వచ్చెను. తరువాత శివరాత్రినాడు ముసికార్తిక దీపముల నోము పట్టి మూడువందల అరువదివత్తులు, నిండైననూనె పోసి శివాలయములో దీపము వెలిగించి యింటికి వచ్చెను. వ్రతఫలము చేతనే వలికిన ఫలములు వచ్చిన యమభటులు పోయి, ఆమె యింటికి వచ్చునటికి తిరిగి నాదు కలిగియుండెను. అప్పుడు చిన్నదయిన వాడుకొళ్ళను, పెద్దయిన నాకు పోయిలుకు ... పను నోము పట్టి నావద్దసెలవి. వినూకోకు. ముసికార్తీక దీపములనోము పట్టినాను. నరకబాధ తప్పి వ్రతఫలము జేసినబ్రాహ్మణేశ్వరుడు వరమిచ్చినాడు. అని యాబ్రాహ్మణుడు భార్య వారందరితో చెప్పెను. అప్పుడు కలియుగమునందు సంకల్ప పట్టి ఉద్యాపనము చేసుకొని సిరిసంపదలతో తులతూగిరి.

దీనికి ఉద్యాపనము:— అయిదుమూళ్ళ పొంగవస్త్రములో అయిదు సోలకల బియ్యము మండపముపోసి, దక్షిణ, తాం

బూ.

బూరెలను పెట్టి, సెంకిక్రమిదలో పయికప్పి [illegible] గించి ఒకబ్రాహ్మణునకు వాయన మీయవలెనని [illegible] నను భక్తిపూర్వకముగా, కథ లోపమయినను బ్రాహ్మణుడు [illegible] రాదు.

---

16. కన్యాశుల్కపెండ్లి కథ.

ఒక బ్రాహ్మణుడు [illegible] తన భార్య ఆచినట్టుగానే [illegible] పిల్లకు అన్నము పెట్టక, [illegible] ము [illegible], అప్పుడ్లు, [illegible] వెళ్ళిపోయెను. పిల్ల [illegible] వెళ్ళి తీసుకొని రావలెనని [illegible], ఆక యిక్కడ నున్న [illegible]. నేనిప్పుడేమి చూచిని [illegible]? [illegible]. నీవే వెళ్ళి తీసుకొని రమ్మని [illegible] సరే అని వెళ్ళి పిల్లను [illegible]! మా మనుమరాలికి పెళ్ళి [illegible], [illegible] పిలు లేదని [illegible] చెప్పి [illegible] మేమే పెళ్ళిచేసుకొంటామని పంపు డని తీసుకొని [illegible].

టికి తీసుకొనివచ్చినతరువాత నాపిల్లను ఎత్తుకోమని చెప్పి కొంచెము అరిసెముక్క పెట్టి తాను వెళ్ళి తులసెమ్మకు పూజచేసుకొనుచుండెను. సవతితల్లి పూజచేసుకొని వెళ్ళినతరువాత తానుకూడవెళ్ళి పూజచేసుకొని యాపిల్ల చేతిలోని అరిసెముక్క నైవేద్యము పెట్టెను. అప్పుడుతులసెమ్మ ప్రత్యక్షమై నీవు కన్నెతులసెమ్మ నోముపట్టి ఉల్లంఘన చేసినావు. అందుకుచేత నీకు బాల్యంలో తల్లిచనిపోయినది. ఆకారణముచేతనే యీ చిక్కులు కలిగినవి. కాబట్టి ఇప్పుడు కన్నెతులసెమ్మనోము నోచుకొని పదాదిఅయినతరువాత ఉద్యాపనము చేసుకొమ్మని చెప్పి యామె యదృశ్యమయ్యెను. ఆపిల్ల ఆప్రకారము నోముపట్టి ఉద్యాపనము చేసుకొనగా సవతితల్లికి ఆమెపైని ప్రేమకలిగెను.

దీనికి ఉద్యాపనము:—కన్నెపిల్లకు తలంటి నీళ్ళుపోసి పరికిణీ, రవికయిచ్చి పదమూడుజోడాలు నేతి అరిసెలు వాయనము ఇయ్యవలయును. మరి పదమూడుజోడాలు నైవేద్యము పెట్టవలెను. శక్తి తప్పినను భక్తి తప్పరాదు. కథ లోపమైనను వ్రతలోపము కారాదు.

---

17. కాటుక గౌరీకథ

ఇరుగు గ్రుడ్డి, పొరుగు గ్రుడ్డి, ఇంటియిల్లాలు గ్రుడ్డి మాయింటి బ్రాహ్మణునకు గ్రుడ్డి అని విచారించుచు ఒక బ్రాహ్మణుని భార్య కూర్చుండెను. అప్పుడు పార్వతీపరమేశ్వరులు ఆమెకు ప్రత్యక్షమై ఏమమ్మా! యీలాగు విచారించుచున్నావని యడిగిరి. నాకేటికి వెళ్ళండి అని యామె చెప్పగా వారాకేకావలెను. ఎందుకో చెప్పవలెనని వారు మరల నడిగిరి. ఇరుగు గ్రుడ్డి, పొరుగు గ్రుడ్డి, ఇంటిలో నాకు గ్రుడ్డి, మాయింటి ఆయనకు గ్రుడ్డి, అందుకుచేత ఏడ్చుచున్నానని యామె చెప్పెను. నీవు క్రిందటిజన్మమున కాటుకగౌరి నోముపట్టి ఉల్లంఘనము చేసినావు అందుకుచేత నీలాగు కలిగినది. ఇప్పుడా కాటుక గౌరి దేవి నోముపట్టి ఏడాది అక్షతలు వేసుకొని తరువాత ఉద్యాపనము చేసుకొమ్మని చెప్పిరి. ఆమె ఆప్రకారము నోముపట్టి ఉద్యాపనము చేసుకోగా అందరికి కన్నులువచ్చి సుఖముగానుండిరి.

దీనికిఉద్యాపనము:—నోముపట్టి ఏడాది అక్షతలు వేసుకొన్నతరువాత ముత్తైదువకు తలంటి నీళ్ళుపోసి కరకంచు చీర యిచ్చి, కాటుకబరిణెయిచ్చి రవికెలగుడ్డ, దక్షిణతాంబూలము ఇయ్యవ తప్పినను భ తప్పరాదు. కథ లోపమైనను వ్రతలోపము కాకూడదు.

18. ఉట్లమీద ఆవఘవ్రతకథ.

ఒక బ్రాహ్మణునికూతురు ఉట్లమీద ఆవఘవ్రతము పట్టి ఉల్లంఘనముచేసెను. అందుచేత నిర్ధనరికముగా కడుపుతో కొడుకుల వచ్చెను. సంశయము లేకుండ నిర్మూలమయ్యెను. ఆ దుఃఖము భరించలేక ఆమె అడవికి వెళ్ళి యేడ్చుచుండగా పార్వతీ పరమేశ్వరులు భూమి పాలించుటకు వచ్చి ఏమి యీలాగేడ్చుచున్నావని యడిగిరి. మీ కెందుకు నాయనా? మీదారిని మీరు వెళ్ళండి, మీరేమి ఇచ్చేవారా? తెచ్చేవారా? అని ఆమె చెప్పెను. అప్పుడు వారు దీని కింకను వ్రతపరిహారము కాలేదు, మన మేమి చేయుదము అని వెళ్ళిరి. ఆమె అలాగె దుఃఖించుచుండెను. వారు కొన్నాళ్ళకు తిరిగి అక్కడికే వచ్చి మునుపటి పోలికనే ఆమెను చూచి ఏమి యీలాగున్నావని యడిగినారు. అందు కామె నాయనా! నాకష్టము, మీ కెందుకు? అని చెప్పగా, ఓహో! ఈమెకింకను వ్రతపరిహారము కాలేదని మరల వెళ్ళిపోయిరి. ఆమె చెట్టుపుట్టలయి అడవులవెంట తిరుగుచుండెను. అప్పుడు పార్వతి పరమేశ్వరులు మరల వచ్చి ఇంకను ఈలాగే తిరుగుచున్నావా? యని అడిగిరి. అప్పు డామె నాయనా! పుట్టిన బిడ్డలు బుగ్గిఅయిపోయినారు, కొంపమీద గొడుగు తప్పిపోయింది.

అన్నాళ్ళు పాట్లయీలాగు తిరుగుచున్నాను, అని చెప్పెను. నీవు పూర్వజన్మమున అస్తమించని ఆదిత్యుని నోము పట్టి ఉల్లంఘనము చేసి నావు. అందుచేత యీలాగు తిరుగుచున్నావు. ఇప్పుడైనా యింటికివెళ్ళి యీనోము పట్టి కథచెప్పి అక్షింతలు వేసుకొని పదాది అయిన తరువాత ఉద్యాపనము చేసుకోవలెను. అని పార్వతీపరమేశ్వరులు చెప్పిరి. ఆమె ఆప్రకారము ఇంటికి వెళ్ళి ఆనోము పట్టి పదాది అయిన తరువాత ఉద్యాపనము చేసుకొ నెను.

దీనికి ఉద్యాపనము:—ఒకముత్తయిదువకు తలంటి నీళ్ళుపో సి, రవికలగుడ్డ, దక్షిణ తాంబూలము ఇచ్చి, పన్నెండు ఉట్లు పూసి కసి ఉన్న ఆవకొమ్మలు తెచ్చి, పోన నెయ్యి, బెల్ల ముతో ఆముత్తయిదువకు వాయనమియ్యవలెను. శక్తి నాభక్తి తప్పరాదు. కథలోపమైనా వ్రతలోపము కాకూడదు

---

19. పసుపుపూవుల నోముకథ.

శివా! మహాదేవా! సింహద్వారమున దేవా! ముంగిలో ముసుగు వేయకుండా అధమస్థానమున అల్లుడింటికి వెళ్ళకుండా పూవుపూజచేసితిని దేవా! ఉత్తమమై

ప్పినోచితిని దేవా! రెండుపూవుల పూజచేసితిని దేవా! సుప్ర
త్రిసావిత్రి కలుగ నోచితిని దేవా! మూడుపూవులపూజ చేసి
తిని దేవా! ముత్యాల గొడుగులనీడ నడవనోచితిని దేవా!
నాలుగుపూవు పూజచేసితిని దేవా! నవధాన్యాలు నాయిం
టికి రానోచితిని దేవా! అయిదు పూవులు పూజ చేసితిని దే
వా! ధరణిదేవి వంటి తల్లి తండ్రులు రానోచితిని దేవా! ఆ
రుపువ్వుల పూజచేసితిని దేవా! ఆదిత్య భగవానులవంటి అత్త
మామలు రానోచితిని దేవా! ఏడుపువ్వులు పూజ చేసితిని
దేవా! ఏకచక్రముగ నేల నోచితిని దేవా, ఎనిమిదిపూవులు పూ
జ చేసితిని దేవా! ఎనుబదికంసాలులు చేసినసొమ్ములు ఎ ఎ
తెగకుండా పెట్టనోచితిని దేవా! తొమ్మిది పూవులు పూజ
[illegible]తిని దేవా! తొమ్మిదిజగంఘులు తోడుగా నోచితిని దేవా!
[illegible]పూవులు పూజ చేసితిని దేవా! పట్టపురాజున కిష్టమైన
[illegible] నోచితిని దేవా! పదకొండు పూవులు పూజ చేసితిని
[illegible] పుత్రి [illegible] నోచితిని
[illegible] పూవులు పూజ చేసితిని దేవా! ఎక్కువ
మిక్కిలి సంపద కలుగ నోచితిని దేవా! ప
పూజ చేసితిని దేవా! పార్వతీసాన్నిధ్యము
[illegible]చ్చితిని అక్షయ మిచ్చితిని న[illegible]
[illegible]కోరంగము శివభక్తురాలా! కోర

నేమున్నదయ్యా, మానసేమున్నదయ్యా, ఇష్టసంపదలను స
ద్గురుమూర్తులను గోరితిని, పార్వతీదేవి వంటిని కూతుంగా, ల
క్ష్మీదేవి వంటిదిని కూతును. మెచ్చితిని అన్నా, యిచ్చితిని వరము
మింకొకటి కోరవే మహేశలింగము శివభక్తురాలా, కోర చే
మున్నదయ్యా, మానసేమున్నదయ్యా, పరాంగ్గుని కొడుకు
లను గోరితిని. నువ్వలాంటి కొడుకు, జ్ఞాని కొడుకు, అం
దెలాంటి కొడుకు, అమ్మా అన్నము పెట్టుమనేవాడు కొడుకు,
దగ్గు పోయుమనేవాడు కొడుకు, పదనుట భారతము చదువు
వాడు కొడుకు, ఉత్తరాది యాత్రలువాడు కొడుకు, దక్షిణా
ది ద్వారమెట్టినవాడు కొడుకు, గోవును దెచ్చి వాకిట్ల పెట్టి
గోదానము చేయుమనేవాడు కొడుకు, అన్నమును పంచిపిరాం
శి జేసి అన్నదానము చేయుమనువాడు కొడుకు, కన్యలను
గని దగ్గర పెట్టి కన్యాదానము చేయుమనువాడు కొడుకు, సు
వర్ణము దెచ్చి పళ్ళెముల నుంచి సువర్ణదానము చేయుము మను
వాడు కొడుకు, వస్త్రములు తెచ్చి దండెముల వేసి వస్త్రదా
నము చేయుమనువాడు కొడుకు, ఇటువంటి కొడుకులను పది
మంగ్గురు కొడుకులను గోరితి దేవా! మెచ్చితిని అన్నా, యి
చ్చితిని వరము మరియొకటి గోరవే మహేశలింగము శివభక్తు
రాలా, కోరనేమున్నదయ్యా, మానసేమున్నదయ్యా, సోమ
సుజులవారి సోమిదేవమ్మ పెద్దకూతురునై పుట్టవలెనవే

యిప్పట్లు రాజనాలు పదిపుట్లు అపరాలు, అయిదుపుట్లు జీలకఱ్ఱ
పండుచున్నప్పు, ముద్దిసింగున, సిద్దెమునెయ్యి, పెరుగాకు, పెరుగు
పోక, గున్నాగి కొయ్యంత సున్నము, పదికడవల ఆన, యిగ్నైకడ
వల పెరుగు, చద్దికంచాలక్రింద చెల్లగోరితిని దేవా! మెచ్చితివిలె
కా యిచ్చితివి వరము మరియొకటికోరవే మాహేశలింగము
శివభక్తురాలా! కోరనేమియున్నదయ్యా! మూన నేమున్నదయ్యా!
సోమరాజుగారి సోమిదేవమ్మ పెద్దకోడలునై వేగివేసినవే
యిప్పట్లు రాజనాలు, పదిపుట్లు అపరాలు అయిదుపుట్లు జీలకఱ్ఱపండు
ము ఉప్పు ముద్దిసింగువ సిద్దెమునెయ్యి పెరుగు ఆకు పెరుగుపో
కా గున్నాడి కొయ్యంత సున్నము, పదికడవలాన, యిరవయికడవ
ల పెరుగు, వేసిపళ్ళేరాల క్రింద చెల్లగోరితినయ్యా దేవా! మె
చ్చితివా కా. ఇచ్చితివి వరము. మరియొకటికోరవే మహేశలిం
గము శివభక్తురాలా! కోరనేమున్నదయ్యా మూననేమున్నద
య్యా నాల్గిటికలిసతల్లి, తల్లి, తాను మూడుతోటలపూవులునుండి
చికొని ఆరుతోటలపసపు రాచుకొని మునిమనములను చెంకి జె
ట్టుకొని ప్రట్టిసంచము పరుపుమీదపరుండగోరితినయ్యా దేవా!
మెచ్చితివా కా యిచ్చితివివరము. మరియొకటికోరవే మహే
లింగము శివభక్తురాలా కోరనేమున్నదయ్యా మూననేమున్న
దయ్యా! అత్తగారత్తగారు, అత్తగారు, తాను మూడుతోటలపూ
వులు ముడిచికొని ఆరుతోటలపసపు రాచుకొని మనుమలను

చంకబెట్టుకొని పువ్వులపాన్పుపయివరుండగోరితినయ్యా దేవా! మెచ్చితినిలక్కా, ఇచ్చితినివరము. మరియొకటిగోరవే మహాశ లింగము శివభక్తురాలా, కోరనేమున్నదయ్యా, మాననేమున్న దయ్యా, పసుపువ్వులనోముపట్టిన పడతివచ్చినది, కడగంటికాళ్లు, వేయండిగద్దె, పూలతోటలోకి తీసికొనివెళ్లిపురాణశాస్త్రములు విప్పిచూపించిండి యేలాగువచ్చినదియో, యెటువచ్చినదియో, నీలాంబరమున నిలచియే వచ్చినదియో, కనకాంబరమున కది లేవచ్చినదియో, వెల్లచీరలోవెలసియే వచ్చినదియో, ఆలాగే వచ్చినదియో, అటువచ్చినదియో, ఉద్దండపురుగులుపడకుండా, ఇనుపముక్కులకాకులు పొడవకుండా పసుపువ్వుల నోముపట్టి న పడతికి స్వర్గమునకు తలుపులుతీసిపెట్టండి. ఆమె నోచిననో ము భూలోకమంతయునోచినారు. శక్తితప్పినాభక్తితప్పరాదు. అక్షింతలు తప్పినా లక్షవేలు అయిదువతనము.

నోము పట్టెడు విధానము:—నోము ఇంక పట్టెదర నగా నిత్యమల్లెచెట్టునో మరియేదయినా పువ్వులచెట్టునో దొ డ్డియందు వేసికొని ప్రతిరోజును పదమూడు పువ్వులు గౌరిదే వికి పూజచేసుకొనవలెను. రోజు కొకమారు కథ చెప్పుకొనవ లెను. పదమూడుపద్మాలు, పదమూడువత్తులదీపము, పదమూ డు ప్రదక్షిణాలు.

ఉద్యాపనము:—పదమూడు దోసిళ్ళ బియ్యము, పద

మూడు బంగారుపువ్వులు,పదమూడుకానుల దక్షిణ, శివాల
యమునకు పట్టుకొనివెళ్లి శివలింగమునకు పూజచేయవలెను.

---

20. కార్తిక చలిమిళ్ళనోము కథ.

రాజుకూతురు,ప్రధానికూతురు కార్తిక చలిమిళ్లనోము
పట్టినారు. ప్రధానికూతురు పట్టినయేడు నీలాటిరేవున వాయ
నమిచ్చినది. నీలాటిరేవున వాయనమిచ్చినందుకు నిధినిక్షేప
ము పరమేశ్వరుడామెకు దయచేసెను. మరుచటి సంవత్సరం
కొమ్మక్రింద వాయనమిచ్చెను. అట్లుయిచ్చినందుకు కొమ్మనాజే
నుగులవంటి కొడుకులను పరమేశ్వరు డామె కిచ్చెను. మూ
డవయేడు గుడిలో వాయనమిచ్చినది. అట్లుఇచ్చినందుకు పా
ర్వతిదేవివంటి అయిదవతనము నిచ్చెను. రాజుకూతురు లంఘ
నముచేసినది. అట్లు లంఘనము చేయుటచే నామెకు హీనదశ
పట్టిమగడెప్పుడు రోగాలతో తీసుకొనుచు నుండెడువాడు. తన
తోటి ప్రధానికూతురు సకలైశ్వర్యము లనుభవించుచుండగా
తా నాహీనదశ ననుభవించలేనని యెడవులపాలైపోయి పార్వ
తీపరమేశ్వరులను ధ్యానముచేసికొనుచున్నది. అట్లామె యుం
డగా పార్వతీపరమేశ్వరులకనుగ్రహము వచ్చి ముదిదంపతుల
రూపమున నామెకు ప్రత్యక్షమయి 'యేమమ్మా! ఇట్లుదుఃఖం

చుచున్నావని యడిగిరి. మీకెందుకమ్మా!, అర్చెదువారా! తీర్చెదువారా! వెళ్లుడని వారితో నామెపలికెను. అప్పుడు పార్వతీదేవి పరమేశ్వరుని చూచి ప్రధానికూతురు కార్తికచలిమిళ్ళనోముపట్టినది. రాజుకూతురునుపట్టినదిగదా! రాజుకూతురీలాగుండడమేమి? ప్రధాని కూతురట్లుండడమేమి? అనియడిగెను. పరమేశ్వరుడు పార్వతీదేవితో ప్రధానికూతురునీళ్ళరేవున వాయనమిచ్చినందుకు నిధినిక్షేపమిచ్చితిని. కొమ్మక్రింద వాయనమిచ్చినందుకు కొమ్ము లేనుగులవంటి కొడుకులనిచ్చితిని. నన్నుబోల వాయనమిచ్చినందుకు నిన్నుబోలనయిదవతనమిచ్చితిని. రాజుకూతురుల్లంఘనము చేయుటనుబట్టి యామె హీనదశననుభవించవలసివచ్చెను. అని చెప్పినాడు. అప్పుడు పేదముత్తయిదువరూపముదాల్చి యున్న పార్వతీదేవి యారాజుకొమార్తెతో నీసంగతి చెప్పి వెంటనే తాను కార్తిక చలిమిళ్ళనోము తిరిగియామెచేపట్టించి యథావిధిగా నుద్యాపనము చేయించి యింటికి నామెనుపంపించెను. రాజుకూతురు తనయింటికి వచ్చేసరికి ఇల్లు సకలైశ్వర్యములతో తులతూగుచుండెను. మగడును సుఖముగాను ఆరోగ్యముగా నున్నాడు. అప్పుడామె పట్టిననోము లోకమందరు పట్టిరి.

విధానము:- పట్టినయేడు అయిదుమానికల బియ్యము, మరుచటిసంవత్సరము పదిమానికలబియ్యము, మూడవయేడు

పది హేనుమాని కెలబియ్యము, చలిమిడిముద్దలుచేసి,పట్టిన యేడు అయిదుగురు ముత్తైదువులకు,'మరుచటి యేడు పదిమందికి,మూడవయేడు పది హేనుగురికి వాయనమీయవలెను. ఈనోము కార్తికపున్నమినాడు పట్టవలెను.ఇదే ఉద్యాపనము.

---

21. తరగనాదివారములకథ.

రాజుకూతురు, ప్రధానికూతురు, తరగనియాదివారములు నోముపట్టిరి. ప్రధానికూతురు యేడాదిన్ని ఆదివారమాదివారము, తరిగినకూర తిన గను, తరుగకుండగను, తరుగమ నకుండగను, ఉండి భ శ్రద్ధలతో నోచుకుని, 13 గొబ్బరికాయలు, 13 కానులు,చీర,రవికె, పెట్టెలోబెట్టి ముత్తైదువునకు వాయన మిచ్చుచున్నది. ఆమెకు గృహమునిండుగ నెక్కడ చూచినను సిరిసంపదలు తులతూగుచుండెను. రాజుకూతురు సింగనాదము తరిగితేనేమివచ్చినది?తింటే మివచ్చినది?అని తరిగినకూరలు తినుచు తరుగుచుభ లేక ధలేక నోముఉల్లంఘనము చేసినది. రాజుకూతురునకు పుట్ బిడ్డలుచచ్చుచు నుండేవారు. ఈమెప్రధానికుమార్తెను దాని యదృష్టమును చూచి సహింపలేక యొకనాడు ప్రధాని కుమార్తెయొక్క బిడ్డలనందరిని తనయింటికి రప్పించి తలకాయ లన్నియు కోసి పెట్టెలోబెట్టి

ప్రధానికూతు రింటికి పంపెను. ఇక్కడ రాజుకూతురు పిల్లల నందరిని నరుకునరికి అక్కడ ప్రధానికూతురింట్లోపార్వతీదేవి ఇకనొక అంతమంది పిల్లలను వేసిఉంచిపోయెను. ఈపిల్లలకామె యన్నముపెట్టుకొనుచు నుండగా రాజుకూతురుపంపిన పెట్టె యింటికిరాగా ఆపెట్టెతీసి చూచుకునే సరికి దానిలోనాడుచు,పాడుచు పదిముగ్గురుపిల్లలును బైటికివచ్చిరి. వారినివీరిని కూడా చూచుకొనిప్రధానికూతురుసంతోషించుచుండెను. రాజుకూతురు దాసీదానినిచూచిప్రధానికూతురేలాగున నున్నదనిఅడిగినదట. అడిగితే, అమ్మా, పెట్టెలోనిపిల్లలను యింట్లోని పిల్లలనుచూచుకొని ఆమెపట్టరానియానందముతో నున్నదనిచెప్పినది. అదివిని రాజుకూతు రాశ్చర్యపడి యదిపట్టిన నోమే నేనున్ను పట్టినాను. నాగతియీలాగు కావడమేమని యడవులపాలై పోయెను. అప్పుడు పార్వతీదేవి ముసలిముత్తయిదువుగావచ్చి యామెకు కనబడి యేమమ్మా! ఈలాగున వచ్చినావు? అని యడిగినది. ప్రధాని కూతురును, నేనున్ను ఒకేనోముపట్టినాము. అది యీలాగు సిరిసంపదలతో తులతూగుచుండగానే నీలాగున నున్నాను. అందుకొరకుగాను అడవులలోనికి వచ్చితినమ్మా! అని రాజుకూతురు పార్వతీదేవితో చెప్పెను. అప్పుడు పార్వతీదేవి ప్రధానికూతురు తరగని ఆది

వారములనోముభక్తి శ్రద్ధలతో తరగకుండాను,తరగమునకుండాను, తరిగినదితినకుండాను, చేసికొన్నది. నీవు ఉల్లంఘనము చేయుటనుబట్టియీలాటిదశవచ్చినది. అని చెప్పి తిరిగి యామెచేత నోముపట్టించి యధావిధిగా ఉద్యాపనము చేయించి తానావాయన మందు కొన్నది. అపుడు రాజుకూతురు కడువు చలువ,సిరి,సంపద, కలదై యుండెను. ఆమె నోచిన నోమంతా నోచిరి. అక్షింతలు తప్పినను లక్షువే లయిదపతనము.

---

22. గుమ్మడిగౌరి కథ.

ఒక బ్రాహ్మణునకు ఒకడే కుమారుడు కలడు. ఆకొడుకునకు పెండ్లియయిన కొన్నాళ్లకు గండ మున్నదని జ్యోతిష్కులు చెప్పిరి. అట్లుండగా కొన్నాళ్ళకొచిన్నవాని కొక చిన్నదానిని పెండ్లిజేసిరి. వారు కాపురము చేయుచుండగా కొన్నిరోజులకు యమదూతలువచ్చి మీపిల్లవానిని దీసుకొని వెళ్లెదమని తలి తండ్రులతో చెప్పిరి. అప్పుడు తలి తండ్రులు, అయ్యలారా! పెండ్లి అయ్యేవరకే మాపిల్లవాడుకాని పెండ్లిఅయినతరువాత పెండ్లాముపుణ్యము మేమేమిచేయుదుము? తీసుకొని వెళ్ళుడనిచెప్పిరి. ఆమాటలు విని యాచిన్నది తన

భర్తను, అడవిలోనికి తీసుకొని వెళ్ళినది. యమభటులకు చి క్కకుండ కాపాడుదమని తీసుకొని వెళ్ళుచున్న యాచిన్నదా ని వెర్రితనమును చూచి పార్వతీపరమేశ్వరులు దయగలవారై ముసలిదంపతులవేషములు ధరించి ఆచిన్నదియు భర్తయు నున్నచోటికి వచ్చిమీరెక్కడకు వెళ్ళు చున్నారని యడిగిరి. అందు కాచిన్నది మీరార్చేవారా? తీర్చేవారా? మీకెం దు కని చెప్పినది. ఆలాగుకాదు. అమ్మాయీ! ఆర్చెడివార ము మేమే, తీర్చెడివారము మేమే, చెప్పవలసిన దని మరల పార్వతీపరమేశ్వరులు అడుగగా, నా భర్తకోసము యమదూ తలు వచ్చినారు. అందుచేత నాభర్తను అడవిలోనికి తీసుకు నివచ్చి పార్వతీదేవి నడిగి, అయిదవతనము తెచ్చుకొందమని వచ్చినాను, అని యాచిన్నది చెప్పెను. అప్పుడు, ముసలము త్తయిదువగానున్న పార్వతీదేవి యాచిన్నదానిని చూచి, అ య్యో! గుమ్మడిగారి నోముపట్టి పెద్దముత్తైదువను నాకుద్యా పనము చేసుకోవమ్మా, నీమగనికి గండము గడచి నీకైదవతన ము వచ్చును. అనిచెప్పి ఆయడవిలో మూడుగుమ్మడిపళ్ళుకోసి రవికెలగుడ్డపసుపు, కుంకుమ, తాంబూలము గావించి తానాచి న్నదానిచేత వాయనము పుచ్చుకొనెను. వాయనము పుచ్చు కొని పడాది గుమ్మడికాయకూర తినవద్దని చెప్పి పంపెను.

ఈచిన్నది తిరిగి యింటికివచ్చి నూరేండ్లు అయిదవతనముతో నుండెను. ఈసంగతంతయు నిరుగుపొరుగమ్మలు తెలుసుకొనిరి. ఆమెపట్టిననోము జగమంతాపట్టిరి- శక్తితప్పినా భక్తితప్పరాదు. అక్షతలుతప్పినా లక్షవేలయేండ్లు అయిదవతనము కథలోపమయినా వ్రతలోపము కారాదు.

---

23. పువ్వులతాంబూలముల నోముకథ.

ఒక రాజుకూతురి కెప్పుడు మగడేలేవాడుకాడు. ఆవిడ సంతానములేక, సిరియొల్లక, అడవులను బట్టి పోయెను. పార్వతీదేవి ముసలిముత్తైదువవేషము వేసుకొనివచ్చి, ఏమిబిడ్డా! యీలా వచ్చితివని యడిగెను. ఏమి చెప్పనమ్మా! నాస్థితి అంతా యిదియని తనకథ యంతయు చెప్పెను. అప్పుడు పార్వతీదేవి నేను చెప్పినట్లు చేయుము. అమ్మాయీ! నీమగనికి నీమీదదయవచ్చును. తరువాతసంతానముకలుగును. సకలభాగ్యాలువచ్చును. అని చెప్పెను. రాజుకూతు రామె మాటలకు సంతోషించి యింతకంటే యేమికావలెను. చెప్పుమని యడుగగా, పార్వతీదేవి అమ్మాయీ! నీవు తిన్నగా యింటికి వెళ్ళిప్రతిదినము అయిదుపువ్వులు తాంబూలములో పెట్టి ఒకఏడాది భక్తిశ్రద్ధలతో పార్వతీదేవి పేరుచెప్పి ఒకముత్తైదువ కిచ్చి తరు

వాత పళ్లెమునిండా పువ్వులుపోసి ఒక బంగారుపువ్వు చేయించి చీర,రవికెలగుడ్డ పెట్టి పళ్లెములో కూడా ముత్తైదువకు ఉద్యాపనము చేసుకొనుము, అని చెప్పెను. ఆమాటలు విని ఆమె తిన్నగా, యింటికి వచ్చిభక్తిశ్రద్ధలతో పార్వతీదేవి పేరు చెప్పి యేడాదిపైనచెప్పినప్రకారము పువ్వులతాంబూలాలిచ్చుకొని ఆవిడచెప్పినప్రకారము ఉద్యాపనము చేసుకొన్నదట. అప్పటినుండి ఆరాజుకూతురు, మొగుడు నీళ్ళుపాలు కలసినట్లుకలసి సుఖము లనుభవించిరి. తరువాత ఆమె ముత్యాలవంటి బిడ్డలను కని రత్నమాణిక్యాలు భూషణాలు పెట్టుకొని సుఖముగా నుండెను. ఆమె పట్టిన నోము లోకమంతయుపట్టిరి. శక్తితప్పినా భక్తితప్పరాదు. అక్షతలు తప్పినా లక్ష్మివేలయోడ్లు అయిదవతనము. (ఉద్యాపనము కథలో నున్నది.)

---

24. గంధంతాంబూలాలనోముకథ.

పైకథవలెనే దీనికథయును. ప్రతిదినము అయిదు గంధపుండలు తాంబూలములో పెట్టి యివ్వవలెను.

ఉద్యాపనము:—గంధపుచెక్క, ఆకులు, పోకలు, చీర, రవికలగుడ్డ, పెట్టి ముత్తయిదువకు ఉద్యాపనము చేసికోవలెను.

25. నిత్యతాంబూలాలనోముకథ.

దీనికథయు పైకథవలెనె. నిత్యము ఒకతాంబూలము బ్రాహ్మణుని కియ్యవలెను.

ఉద్యాపనము:— వెండాకు, భమిడీ (పైడి) చెక్క చేయించి ఆకులు, పోకలు, పాందానులో పెట్టిపాందానుతోకూడా బ్రాహ్మణునికియ్యవలయును.

---

26. పసపుతాంబూలముకథ.

దీనికథయును పైకథవలెనే. ప్రతిదినము అయిదుపసుపుకొమ్ములు తాంబూలములో ఉంచిముత్తయిదువుకు ఇచ్చుచుండవలయును.

ఉద్యాపనము:—వీసెయెత్తుబంగారము పసుపు, వీసెయెత్తుబంగారము కుంకుమ, చీర, రవికలగుడ్డ, తాంబూలము పళ్లెములో ఉంచి ముత్తయిదువకు ఇయ్యవలయును. శక్తితప్పినాభక్తితప్పరాదు. అక్షతలుతప్పినాంజలీ వేలయేండ్లుఅయిదవతనము.

---

27. మాఘగౌరికథ.

ఒకబ్రాహ్మణున కొకకుమార్తెకలదు. ఆకూతురికి

చిన్నతనములోనె వైధవరికము వచ్చెను. ఆపిల్లయవస్థ చూడలేక తల్లిదండ్రులు అడవిలోనికి తీసుకొనివెళ్ళి తిరుగుచుండగా ఒక నదిగట్టుమీద కూర్చుండి, పునిస్త్రీలంతా ఒకరేవునను, విధవలంతా ఒకరేవునను, అయిదేసిపద్మాలు పెట్టుకొని నోము నోచుకొనుచుండిరి. అదిచూచి ఆతల్లిదండ్రులు పిల్లను తీసుకునివెళ్ళి అదేమినోము అమ్మా అని వారిని అడిగిరి. అప్పుడు పార్వతీదేవికూడా ఆముత్తయిదువలలో ఒకముత్తయిదువగా నుండి, వాళ్లనుచూచి వారిమాటలువిని, అయ్యా! ఆనోము నేను చెప్పెదను గాని మీపిల్ల నీనదిలో స్నానము చేయించుదురుగాని తీసుకొనిరండని చెప్పెను. ఇంతకంటేనా అమ్మా అని వారాపిల్లను తీసుకొని వెళ్ళిరి. అప్పుడు పార్వతీదేవి పిల్లను చూచి నీళ్ళలోనున్న యిసుకదోసెడు తీసిగట్టున పోయుమన్నదట. ఆపిల్ల ఆప్రకారము పోయుసరికి అదంతయు పసపు అయినదట. మళ్లీ దోసెడు పోయుమమ్మా అన్నదట. ఆప్రకారముపోయగా అది కుంకుమ ఆయెను. మళ్లీపోయుమనగా ఆచిన్నది మళ్ళి దోసెడుపోయుసరికి అది కొబ్బరి అయినదట మళ్ళి దోసెడు పోయుమన్నా అనిచెప్పగా అదిబెల్లము ఆయెను. మళ్ళి దోసెడు పోయుమమ్మా అనగా ఆమె ఆప్రకారము పోయుసరికి అది జీలకఱ్ఱ ఆయెను. అది చూపించి పట్టినయేడుపసపు, మఱుచటియేడు కుంకుమ,

మూడవయేడు కొబ్బరి, నాల్గవయేడు బెల్లము, అయిదవయేడు జీలకఱ్ఱ, సేరుంబావు సేరుంబావు చొప్పున ముత్తైదువకు తలంటి నీళ్లుపోసి భోజనముపెట్టి వాయనమియ్యమని చెప్పెను. ఈ నోము మాఘమాసములో అమావాస్యవెళ్ళిన పాడ్యమి మొదలు నెల్లాళ్లు మళ్లీ పాడ్యమివరకు నీరాటరేవున పసపుగౌరమ్మను పెట్టుకొని పసపు తోడ అయిదుపద్మాలు, పిండితోడ అయిదుపద్మాలు, కుంకుమతోడ అయిదుపద్మాలు, పెట్టుకొని పూజచేసుకొని యీలా అయిదేండ్లు పూజచేసుకొని గౌరమ్మను నీళ్లలో విడిచి వేసిన వాళ్ళకు నిత్యసౌభాగ్యము వచ్చునని చెప్పెను. ఆప్రకారం ఆపిల్లచేత తల్లిదండ్రులు నోము పట్టించగా చచ్చిన మగడు మళ్ళీ వచ్చెను. ఆమె పట్టిననోమంతాపట్టిరి. శక్తితప్పినా భక్తి తప్పరాదు. అక్షతలు తప్పినా లక్షవేలయేండ్లు అయిదవతనము. ఉద్యాపనము కథలోనున్నది.

---

28. బాలాదివారములకథ.

ఒక బ్రాహ్మణునకు, ఒక కూతురు, ఒకకొడుకు కలరు. కొడుకునకు పెండ్లిఅయి కోడలు కాపురమునకు వచ్చెను. కూతురు చిన్నపిల్ల. ప్రతిదినము వారింటికి యాయవారపు బ్రాహ్మణుఁడు వచ్చేవాడు. ఈచిన్నపిల్ల ఆబ్రాహ్మణునకు రోజు

యాయవారము వేసి నప్పుడల్లా అతడు "గంగాస్నానఫలసిద్ధిరస్తు" అనేవాడు. కోడలు యాయవారము వేయగా "సౌభాగ్యవతీభవ" అనేవాడట! ఆమాటలు విని కూతురు తల్లి దండ్రులతోడ రోజూ బ్రాహ్మడు న న్నొకలాగున, వదినె నొక లాగున దీవించు చున్నాడేమని యడుగు చుండెడిది. ఏ మని దీవించినాడమ్మా! అని తలిదండ్రులు అడిగితే, ఆపిల్ల ఈరెండు మాటలు చెప్పెను. అది విని తలిదండ్రులు దుఃఖపడి మరునాడు యాయవారపుబ్రాహ్మణుడు వచ్చినప్పుడు జాగ్రత్తగా కనిపెట్టి యుండి, ఏమయ్యా! ఆపిల్ల నాలాగున, ఈపిల్ల నీలాగున, దీవించెద వని యడిగిరి. ఆబ్రాహ్మణుడు వారిని జూచి ఆచిన్నదానికి బాల్యములో వెధవరిక మున్నది. గనుక "గంగాస్నానఫలసిద్ధిరస్తు" అని దీవించు చున్నాననియు, ఈచిన్నదానికి చాలా అయిదవతన మున్నది గనుక "సౌభాగ్యవతీభవ" అని దీవించుచున్నాననియు, చెప్పెను. ఆమాటలు విని తల్లిదండ్రులు దుఃఖించి మాకొక్క_త్తే కూతురు, నాయనా! అని మొక్కి ఆబ్రాహ్మణుని కాళ్లమీదపడి, మాపాలి దేవుడవు నీవే గనుక నీపిల్లకు అయిదవతనము వచ్చే మార్గము చెప్పి రక్షించ వల యు నని ప్రార్థించిరి. అప్పుడాబ్రాహ్మడు బ్రహ్మవ్రాత నెవ్వరు తీసివేసేవారు లేరు. అయినను నేనొకమాట చెప్పెద

ను. అలా చేయు మనెను. ఇంతకంటె నేమి నాయనా! చెప్పాను సి వారడుగగా, ఈపిల్లకు పెండ్లి అయినతరువాత కొన్నిరోజులకే భర్త పోతాడు. పోగానే పోయిన భర్త నింటిలో పెట్టి ఈ పిల్లను తీసుకొని మీరు గంగానదికి స్నానానికి వెళ్లండి. ఆలా వెళ్లినపుడల దారిలో నొకముత్తయిదువస్నానానికి వెళ్లుచూ చెంగున కట్టుకున్న పసుపుపొట్లాము, కుంకుమపొట్లాము పడి పోతవి. అవి సంపాదిగ మీపిల్లచేత తీయించి ఆముత్తైదువ తో కూడా వెనుకనే స్నానాలరేవుకకు వెళ్లండి. అక్కడకు వె ళ్లిన తరువాత ఆమె స్నానము చేయుబోయే సమయమున చెం గునున్న మూటలు లేకపోగా అయ్యో! నా పసపు, కుంకుమ యెవరికో దొరకింది అనుకుంటుంది. ఆమాటవినగానే నాకు దొ రకిన దమ్మా! అని మీపిల్లను పసపు కుంకుమ యిమ్మనండి. ఇవ్వగానే ఆముత్తయిదువ ఆ పిల్లచేతిలో రవ్వంత, మీచేతిలో రవ్వంత పసపు, కుంకుమ పెట్టి తాను రాచుకొని స్నానము చే యును. అప్పుడు మీ పిల్ల చేత స్నానము చేయించి యింటికి తీసుకొని వచ్చి సేరుంబావు పాలు పరమాన్నము వండించి అ డుగుమట్టు పైమట్టు తీసి మధ్య నున్నది ముత్తయిదువ కిప్పించి ముత్తయిదువను పంక్తిని పెట్టుకొని భోజనము చేసినతరువాత ముత్తయిదువకు చీరె, రవికెలగుడ్డ, తాంబూలము, దక్షిణతో

ఇయ్యాలి అనిచెప్పెను. ఆలాగు చేసిన చచ్చిన పురుషుడు మః
ళ్ళీ బ్రతుకుతాడు. ఈపిల్ల చిన్నతనంలోను పసపు, కుంకుమ, ఆ
న్ని వస్తువులు దొంగతనము చేస్తుంటే మీరుతల్లిదండ్రులైయుం
డి చూస్తూఊరకొనుటచేత యీజన్మమున ఆదొంగతనము చే
సిన దోషమున యీపిల్లకు బాలవిధవరికదోషమును, చూచిః
చు ఊరకొన్న కారణమున పిల్లను చూచి దుఃఖించుట మీకు
ను కలిగినది. అని చెప్పినాడట. ఆమాటలు విని బ్రాహ్మణున
కు మ్రొక్కి ఆయన చెప్పినప్రకారం పిల్లకు పెండ్లి చేసిన తరు
వాత విధవరికము రాగా గంగాస్నానమునకు తీసుకొని వెళ్ళి
యథావిధిగ జరిపించిరి. ఆ చిన్నదానికి అప్పుడు చచ్చినభర్త
మరల బ్రతికి వచ్చెను. ఆమె పట్టిన నోము జగమంతా పట్టి
అయిదవతనముతో సుఖపడిరి. శక్తితప్పినా భక్తి తప్పరాదు.
అక్షతలు తప్పినా లక్షవేలయేండ్లు అయిదవతనము.

ఉద్యాపనము కథలో నున్నది.

---

29. బచ్చలగౌరి కథ.

ఒక చిన్నది కాపురముచేయుచుండగా అన్నగారు చూ
చుటకు వచ్చెను. ఆ చిన్నది అన్నగారితో కొంతసేపు ఇష్టా
గోష్టి నుండి, పిమ్మట పిండివంటలతో వంటచేసి కూరపోపునకు

కరివేపాకు కావలసివచ్చి, అన్నయ్యా! దొడ్డిలో చెట్టుఉన్నది. కొంచెము కరివేపాకు తెచ్చిపెట్టుమని అడిగెను. అలాగే అని చెప్పి వెళ్ళి యెంతసేపటికి రాలేదు. పాము కరచి అక్కడ పడి పోయెను. ఇంకను అన్నగారెంతసేపటికి రాలేదని ఆ చిన్నది దొడ్లోకి వెళ్ళేసరికి చెట్టుక్రింద పడిపోయినఅన్నగారు కనపడెను. ఆమె తొట్రుపడుచు వెళ్ళి, అన్నా! అన్నా! అని పిలిచి, పల కగపోగా యేడువసాగెను. ఆమె యేడుపు విని ఊళ్ళోవారం దరు వచ్చిరి. అందులో ఒక మునలిముత్తయిదువ ఆచిన్నదాని ని చూచి అమ్మాయీ! నీవిక్కడ లేచి లోపలికివెళ్ళి పువ్వుల తోడ, కాయలతోడ, పండ్లతోడ నున్న బచ్చలిచెట్లు తెప్పించి పూజచేసి ముత్తయిదువకు తలంటి నీళ్ళుపోసి భోజనము పెట్టి వెండిబచ్చలికాయ, బంగారుబచ్చలికాయ చేయించి బంగారు పుది నీవుంచుకొని, వెండిబచ్చలికాయ, చీరె, రవికలగుడ్డ, బచ్చ లిచెట్టు, తాంబూలము దక్షిణతోకూడ ముత్తయిదువకువాయన మిచ్చి భోజనముపెట్టి రావమ్మా! వచ్చి నీఅన్నను లేపవమ్మా! అన్నదట. ఆమాట విని ఆ చిన్నది చటాలున లేచి ఆముసలి అవ్వ చెప్పినట్లు చేసి మళ్ళి వచ్చి అన్నా! అని పిలిచేసరికి నిద్రనుండి లేచిన ట్లాతడు లేచి చూచెను. అప్పుడామె సం తోషించెను. ఇది బచ్చలిగౌరినోమమ్మా! ఇది నోచినవారికి

[illegible]వ, తోడునీడవంటివ, పుట్టింటి చలువ, అయినవతో కలుగును. అవి ముసలిముత్తయిదువ చెప్పి నేను పార్వతీదేవినని చెప్పి అంతర్ధానమాయెనట. ఆనోము పట్టినవారు జగన్నాలు పట్టి ఏడాది బచ్చలి తినకూడదు. శక్తి తప్పినా భక్తి తప్పకూడదు. అంతటం తప్పినా లక్ష వేలయేండ్లు అయిదవతనము. (ఉద్యాపనము కథలో చెప్పబడినది.)

---

30. ధైర్యలక్ష్మి కథ.

ఒక బ్రాహ్మణునకు ఆరుగురుకొడుకులును, ఒక కూతురును కలరు. ఆకూతురు ర[illegible] [illegible] చేయుచుండెను. ఆసమయములో మొదటిఅన్నకు పెండ్లికార్యము తలపెట్టి రావలసిన దని కూతురిని తల్లిదండ్రులు పిలిచిరి. ఆమె సరేఅని తీరా పెండ్లికి ప్రయాణమై పోవుచుండగా ఆమె భర్తకు ప్రాణము మీదికివచ్చెను. అందుచేత నామె అప్రయాణమును మానివేసెను. ఆలా కొన్నిరోజులు ఉన్నతరువాత పెండ్లి అయినతరువాత ఆమెభర్త జబ్బు కుదిరి లేచెను. ఈలాగే అందరి అన్నల పెండ్లింటకి ఆమె ప్రయాణము చేసేసరికి ఆయనకు ప్రాణముమీదికివచ్చి క్రిందపెట్టుచుండేవారు. ఆపెండ్లిరోజులు అయినతరువాత ఆయనకు నెమ్మదిగానుండేది. చివర

కు కడసారపుఅన్నకు పెండ్లి రాగా ఆమె ప్రయాణము
సరికి ఆయనకు పూర్వమూలుప్రకారము ప్రాణముపోయేదికి [illegible]
ను. అలా జబ్బుచేసినప్పటికి ఈసారి ఆమె ధైర్యము తెచ్చుకొ
ని ఇదియేదో చిత్రముగానున్నది. ఇదిచూతము. నాధైర్యల
క్ష్మియే నన్ను కాపాడగలదని ఆమె యెంచుకొని యెవ్వరితో
డను జెప్పక క్రిందపారవేసి పురుషుని చాపలోచుట్టి మూలపె
ట్టి తలుపులు తాళములువేసి తిన్నగా బయలుదేరి పుట్టింటికి
వచ్చుచుండెను. అంతదారిలో నొకజువ్విచెట్టు కనబడెను.ఆమె
ఆచెట్టునద్దకు వెళ్ళి నీవేనా పాలిటిధైర్యలక్ష్మివి. తల్లీ! నేనుతి
రిగ యింటికి వచ్చేటప్పటికి నామగనికి నింపాదిగా నుండిన నీకు
ఏడాది పూజచేస్తానని దణ్ణముపెట్టి తిన్నగాపుట్టింటికి వెళ్ళి అ
న్నపెండ్లి అయినతరువాత యింటికి తిరిగివచ్చెను. వచ్చేసరికి ఎ
ప్పటి జువ్వికిపూజచేసి మఱివచ్చెను. తలుపుతీసిచూచేసరికి మగ
డు లేచియుండెను. మిక్కిలిఆరోగ్యముకలవానివలెనే జబ్బు యే
మిలేక కులాసాగా నుండెను. నాడు మొదలుఏడాది జువ్వికు పూ
జచేసుకున్నదట. అంతట ఆమెకు సిరి,సంపద,తరగనిఅయిదవత
నము వచ్చెను. అంతట ఇరుగుపొరుగుఅమ్మలు వచ్చి,ఏమమ్మా
చచ్చినపురుషుని యింట్లో పెట్టిచక్కా పోయి వచ్చేటప్పటికి పు
రుషుడు లేచి తిరుగుచున్నాడు!ఏమినోము నోచినావు? ఏమివ్ర
తముపట్టినావు? అని అడిగినారట. అడిగితే ధైర్యలక్ష్మినోము

వట్టిజువ్విచెట్టుకు పూజచేసినానమ్మా అన్నదట. ఆమె పట్టిననోము లోకమంతా పట్టిరి. శక్తి తప్పినా భక్తి తప్పరాదు. అక్షతలు తప్పినా లక్షవేలయేండ్లు అయిదవతనము. (ఉద్యాపనము కథ లో చెప్పబడినది.)

---

31. చిలుకుముగ్గులనోముకథ.

ఒక బ్రాహ్మణునకు సంతానము లేకపోయినది. విష్ణుమూర్తినిగురించి తపస్సుచేసినాడు. విష్ణుమూర్తి ప్రత్యక్షమై అయిదవతనము లేనిఆడది కావలెనా? ఆయుర్దాయము లేని మగవాడు కావలెనా? అని అడిగెను. అయిదవతనము లేని ఆడుదియే కావలెనని అడిగెను. ఆప్రకారము నీకు కూతురు పుట్టునని చెప్పెను. తరువాత ఆ బ్రాహ్మణునకు ఒక ఆడపిల్ల కలిగెను. తలిదండ్రులు ఆపిల్లకు నారాయణమ్మ అను పేరు పెట్టి ఆమె వివాహమునుగురించి విచారించుచుండిరి. ఎవరూ చేసుకోన్నరు కారు. తలిదండ్రులు విచారిస్తూ అడవిలోనికి వెళ్ళి ఒక రాతికి పెండ్లిచేయుదమని తలచిరి అప్పుడు అడవిలో ఒక విష్ణువిగ్రహముకనబడగా దానికివివాహము చేసిరి. ఆ గ్రహము బద్దలైపిండిపిండియైపోయెను. అప్పుడాపిల్ల విచారించుచు ఊళ్లోకి వచ్చి విష్ణుమూర్తిని గురించి తపస్సుచేస్తూ ఉండెను. కొ

న్నాళ్ళకు తల్లిదండ్రులు చనిపోయిరి. ఆ చిన్నది రోజూ వంటన్న చేస్తూ మెవరికీ యేమీ పెట్టకుండా, నా యింటికి రాకండి నారాయణ, నన్నెవ్వరు అడగకుండి నారాయణ, అని అంటూ వుండేది. అందరూ ఆ చిన్నదానికి బులో నారాయణమ్మ అని పేరు పెట్టిరి. కొన్నాళ్ళకు ఆమెకు అవసానకాలము వచ్చెను. అప్పుడు నారాయణమూర్తి కాకిరూపమువచ్చి కావు కావుమని అరుచుచుండెను. అందుకామె కోపగించి అలుకుతూవున్న అలుకుగుడ్డ వుచ్చుకొని కొట్టెను. విష్ణుమూర్తి ఆ గుడ్డ వున్న కొని వెళ్ళగా అందులో ఒక కందిగింజ దొరికెను. ఆగింజ మొలకై చెను. అవి మొలచి చెట్టు అయ్యేసరికి నారాయణమ్మ చనిపోయెను. అప్పుడు విష్ణుమూర్తి దానిని తీసుకొనిపోయి ఆ గుడ్డకట్టుకొని వచ్చి ఆ చెట్టుక్రింద వుండమని చెప్పెను. అందుకా చిన్నది విచారిస్తూ నేను నీకు భక్తురాలిని నన్నిట్లు చేయవచ్చునా? అని అనగా, నీవు మెవరికీ దానధర్మాలు చేసుకోలేదు. అందుచేత నీకు యిట్లు తటస్థించినదని చెప్పెను. ఆ చిన్నది సుఖముగా ఆ చెట్టు మీద కొన్నాళ్ళు వుండగా తిరిగి విష్ణుమూర్తి ప్రత్యక్షమై నా భార్య బియ్యపుముగ్గుల నోము పట్టెను. అప్పుడు నన్ను పిలుచుటకు వచ్చెను. అప్పుడు ఒక బిందువు నాకు ధారపోస్తే వస్తానని చెప్పుము. అప్పుడు నీకు మేలు కలుగుతుందని చెప్పెను. ఆ ప్రకారము లక్ష్మీదేవి బియ్యపుముగ్గుల నోము పట్టి యింటిలో

నా [illegible] వచ్చెను. అప్పుడు విష్ణుమూర్తి మహిమవల్ల ఆ [illegible] బయలుదేరెను. అప్పుడు [illegible] అమ్మా! నేను [illegible] పుట్టి దను. [illegible] కోరెను. అందుకు [illegible] అమ్మా! నాకొక బిందువు ధారబోస్తే వస్తాను లేకపోతే రానని చెప్పెను. ఆ ప్రకారం ధారబోసెదనని [illegible] చెప్పెను. అప్పుడు ఆ చిన్నదానిని తీసుకొని వచ్చి [illegible] నోటి [illegible] పట్టి చిలుకుతోకతో ఒక బిందువు ఆ చిన్నదానికి ధారబోసెను. అప్పుడు ఆ చిన్నదానికి ప్రాణములు వచ్చెను. అప్పుడు విష్ణుమూర్తి [illegible] సేవ కలిగెను [illegible]

కు పదిహేనుగురు బ్రాహ్మణులకు పదిహేను కలశలు పదిహేను అంగవస్త్రములు, ముత్తైదువలకు చీరలు, రవికలగుడ్డలు ఇచ్చి, భోజనముపెట్టి, దక్షిణా, తాంబూలము ఇచ్చి ఉద్యాపనము చేసుకోవలెను. శక్త్యానుసారము ఏటా సంతర్పణ చేసుకోవలెను. భక్తి తప్పినా ఫలము తప్పదు. కథ లోపమయినా వ్రతలోపము కాగూడదు.

చిలుకుముగ్గుల నోము కథ.

తలగ … పెరగగా.

తేవచిన్న వానికి యిస్తాగా అని చూస్తూన్నాను ఎవరికి యి
చ్చి చేసినా చచ్చిపోతాడు గనుక యని పర్వతునికి యిచ్చి పెం
డ్లిచేసెను. ఆరాత్రికిచ్చి పెళ్లిచేస్తే ఆరాయికూడా బద్దలయి
పోయెను. ఒక గాంగ్రత్నుమారాలు చిలుకుబుగ్గుల నోముపట్టిం
ది. నోము పడితే నోచిన నోము నాకు ధారాగతం చెయ్యవ
లస్నా అన్నది. పార్వతీ పరమేశ్వరుల దగ్గరకు వెళ్ళిఅడిగింది.
నోచిన నోముకు చేసుకున్న పెనిమిటిని ధారాగతము చేస్తా
రా? ముక్కుడయినా కద్దా! అంది. బింగుపుటు ధారాగతం చే
సింది. విధవకు ధారాగతం చేయవలసి వచ్చింది యేమిటనికో
న్ని నీళ్లుధారాగతం చేసింది. అప్పుడు పన్నెండేండ్ల బాలాకో
మార్తె అయినది. ఈబింగుపులు పడితేనే అయిదోతనం వ
చ్చింది. ఈనోము పడితే ఎంతఫలమో అని అయిదు శేర్ల
పిండి తెచ్చి చలిమిడిచేసి అయిదేళ్ళు చిలుక త్రొక్కుడ్రబ్రాహ్మ
ణున కొక ముద్ద భక్తితో యిచ్చి తన పాలిముద్దలో పాలు నె
య్యి పోసి అందరికి పంచిపెట్టి అయిదుగురు ముత్తయిదు
యిదుగురు బ్రాహ్మణులకు భోజనము పెట్టియుధా
దేళ్ళు నోము నోచుకొని యిదో మో
నుమండపాలు, పదిహేనువత్తులు.
అయిదేళ్ళు చేసి అయిదోదా
కలశాలు, పదిహే

పోయి ముగ్గురికి [illegible] ఆహ్వానించింది. కథలోపమైనా వ్రతలోపము కారాదు. భక్తి తప్పినా ఫలము తప్పదు.

ఉద్యాపనము:— పదిహేను [illegible]లు, పదిహేను వత్తుల దీపములు, పంచముగ్గులు, పదిహేను బ్రాహ్మణులకు అన్నపానము పెట్టించి [illegible] తులసికోట భవిష్యతులసికోట అయిదు మామిడిపండ్లు విద్యా మంటపము ఏర్పరచి పూజ చేసుకొని ఒక బ్రాహ్మణునకు దానమియ్యవలెను. కథ లోపమైనా వ్రత లోపము కాకూడదు. భక్తి తప్పినా ఫలము తప్పదు.

---

32. సావిత్రిగౌరీదేవికథ.

(బొమ్మలనోము)


అనగినగా పార్వతీదేవి మూడుపండుగుల [illegible] [illegible] [illegible] [illegible] యీ భూలోకం మీద అష్ట ఐశ్వ[illegible] పొందేటువంటి ఒక వ్రతము చెప్పమని యడిగెను. [illegible] చెప్పసాగెను. ఏమనగా మూడుదొడ్ల పేడ చేసి మూ[illegible] చేసుకొని పదిమూండు పేర టాళ్ళను [illegible] [illegible]ని చెప్పెను. [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] చలిమి[illegible] [illegible] పెట్టింది. మూడ[illegible]

లు నైవేద్యము పెట్టి ముద్దునా గారానా పెరిగింది. నాల్గవ రోజున నానబియ్యం నైవేద్యము పెట్టి నాగప్పసాని అయింది. అయిదవనాడు పరమాన్నము నైవేద్యము పెట్టి సేగిలేని మనువు కోరింది. ఆరవరోజున గారెలు నైవేద్యము పెట్టి గారాబద్దుడు తోడబుట్టింది. ఏడవనాడు అట్లు నైవేద్యము పెట్టి పట్టి తల్లి అయింది. యెనిమిదవ నాడు బూరెలు నైవేద్యము పెట్టి భూమంతా ఏలింది. తొమ్మిదవనాడు పెరుగు పేరిన నెయ్యి నైవేద్యముపెట్టి పెతాళం ఏలింది. కథ లోపమయినా వ్రతలోపము కారాదు. భక్తితప్పినా ఫలము తప్పదు. వాకు తప్పినా వ్రతము తప్పరాదు.

ఉద్యాపనము:—తొమ్మిదిచేటలు, చేట ఒక్కంటికి తొమ్మిదేసి బొబ్బకాడుములు, తొమ్మిది లక్కజోళ్లు, తొమ్మిది నల్లపూసలు కోళ్లు, తొమ్మిది ఆకులు, తొమ్మిది చెక్కలు, పెట్టి తొమ్మండుగురు ముత్తైదువులకు యివ్వవలెను.

ద్వితీయభాగము

సంపూర్ణము



Saraswathi Power Press, Rjy. 1241—5000—1926.



మనసు ఫౌండేషన్ పుస్తకాల పరిశీలనాపట్టిక

పుస్తకం సంఖ్య	TPLA124B187
పుస్తకం పేరు	స్త్రీల వ్రతకథలు 02
తారీఖు	29/10/24
ముందు అట్ట	సం
వెనుక అట్ట	సం
మొత్తం పేజీలు	65
పెద్ద సైజు పేజీలు	సం
ఖాళీ పేజీలు	B, 62
లేని పేజీలు	17, 18
తయారు చేసినది	Kasimbi
పేజీలు విడదీసినది	Kasimbi
Scan	Ch-Ramya
పరీక్ష చేసినది	DAVEED
పేజీలు సరిచూసినది	
బైండింగు చేసినది	
ప్యాకింగు చేసినది	
పరిస్థితి	Good